నవతెలంగాణ
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం 07 మే 2023

మానసిక వికలాంగుల కేంద్రానికి సోలార్ పవర్ సిస్టం అందచేత



నవతెలంగాణ-సిద్దిపేట

అలయన్స్ క్లబ్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అభయ జ్యోతి మానసిక వికలాంగుల పాఠశాలలో గందెశిరి కృష్ణమూర్తి -భారతమ్మ పెళ్లిరోజు సందర్భంగా సోలార్ పవర్ సిస్టంను పాఠశాలకు అందజేశారు. ఇందుకు సంబం ధించిన రూ.21,000విలువ గల బ్యాంక్ చెక్కును అభయజ్యోతి పాఠశాల ఫౌండర్ అయిన జోజికి అందజేశారు. అలయన్స్ క్లబ్ చార్టర్ గవర్నర్ పెద్ది వైకుంఠం నాగమణి, గంధసిరి కృష్ణమూర్తి భారతమ్మ దంపతులను సభ్యులం దరూ శుభాకాంక్షలు తెలిపారు. మానసిక వికలాంగుల విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు, జ్యూస్, స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ జిల్లా గవర్నర్ సోమ వనజ, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మెన్ ఆత్మ రాములు, మోర్ అంజయ్య, వైస్ గవర్నర్ బాలచంద్రం, సహాయ కార్యదర్శి సుజాత, శ్రీకృష్ణ క్లబ్ అధ్యక్షులు కూర రాములు, ఇతర క్లబ్ల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, సభ్యులు, వాసవి క్లబ్ అధ్యక్షులైన రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి రవీందర్, అయితే శంకర్ , వీరేశం పాల్గొన్నారు.

పొట్లపల్లిలో వృద్ధుని ఆత్మహత్య పై ఏసీపీవిచారణ



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

పొట్లపల్లి గ్రామంలో ఇటీవలే వెంకటయ్య అనే 90 ఏండ్ల వృద్ధుడు వ్యవసాయ పొలాల వద్ద తనకు తాను కాల్చుకొని మృతి చెందిన ఘటనపై.. శనివారం హుస్నాబాద్ ఏసిపి సతీష్, సీఐ కిరణ్, ఎస్ఐ మహేష్ కలసిఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి సతీష్ మాట్లాడుతూ.. వెంకటయ్య తనకు ఉన్న నాలుగు ఎకరాల పొలాన్ని నలుగురు కొడుకులకు పంచి ఇవ్వగా, ఒక్కొక్క కొడుకు నెల రోజులు తండ్రిని పోషించడానికి నిర్ణయించుకున్నారన్నారు. నెలకు ఒక కొడుకు దగ్గర ఉండడం ఇష్టం లేక మనస్తాపం చెందాడన్నారు. దీంతో గ్రామ శివారులో ఉన్న తాటి మట్టలు ఒక దగ్గర పోగు చేసి నిప్పు పెట్టుకుని మంటల్లోకి వెళ్లి ఆత్మహత్య చేసుకున్నట్టు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. ఇలాంటి హృదయవిదారక ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. కనిపెంచిన తల్లిదండ్రుల యోగ క్షేమాలు చూసుకోవడం కొడుకులుగా బాధ్యత అని.. ఆ బాధ్యతను ఎవరూ విస్మరించవద్దని సూచించారు.

ప్రత్యేకతను చాటిన..

ప్రత్యామ్నాయ సాంస్కృతిక కార్యక్రమాలు

ఆర్థిక పోరాటాలతో పాటు సామాజిక వివక్ష, అణచివేతకు వ్యతిరేకంగా జమిలీ పోరాటాలు చేస్తున్న సీఐటీయూ మేడే సందర్భంగా ప్రజల్లో ప్రత్యామ్నాయ సంస్కృతిని పెంపొందించేందుకు వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించింది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మేడే వారోత్సవాలను ఘనంగా జరిగాయి. మేడే శిబిరాలను ఏర్పాటు చేసి నిర్వహించిన ప్రత్యామ్నాయ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకతను చాటుకున్నాయి. మహిళలు, మధ్యతరగతి, పేద ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, పిల్లలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

- సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వారోత్సవాలు
- సంగారెడ్డి ఆటా-పాటా-సంస్కృతిక కార్యక్రమాలు
- సిద్దిపేట జిల్లాలో అంబలి కేంద్రాలు, ముగ్గుల పోటీలు
- మెదక్‌లో కవి సమ్మేళనం, మేధావుల సమాలోచనలు
- నేడు మేడే ముగింపు సభలు, ర్యాలీలు
- ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగంలో పోరాటాలు : సీఐటీయూ నేతలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయప్రతినిధి

సీఐటీయూ నిర్వహించిన మేడే వారోత్సవాలు విజయవంతమయ్యాయి. ఈ సారి ప్రత్యామ్నాయ సంస్కృతిని పెంపొందించేందుకు వారం రోజుల పాటు వివిద రూపాల్లో మేడే వారోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు, బతుకమ్మ ఆట-పాటలు, కోలాట నృత్యాలు, పిల్లలు, పెద్దల స్టేజ్ డ్యాన్స్, ఉపన్యాసాలు, వ్యాసరచన, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ వంటి పోటీలు నిర్వహించారు. పిల్లలు, పెద్దలు తమలో ఉన్న ప్రతిభను చాటారు. కార్మికులు, కర్షకులు, రైతులు, శ్రామికులు, మహిళలు శ్రమ చేసి సంపదను సృష్టించడమే కాదు వివిద రంగాల్లో తాము ప్రతిభకల్గి ఉన్నామని చాటారు. కంపెనీలు, మున్సిపల్, ఆసుపత్రి, పంచాయతీ, బీడీ, ట్రాన్స్‌పోర్ట్ రంగాలకు చెందిన కార్మికుల కుటుంబాలకు చెందిన పిల్లలు, మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. యువతకు వాలీబాల్, కబడీ, క్రికెట్ ఆటలు పెట్టారు. భవానీ, గణేష్ నవరాత్రి ఉత్సవాలు, హనుమాన్, అయ్యప్ప మాల ధారల వంటి ఆధ్మాతిక మనువాద సంస్కృతిలో భావవాదంతో యువత కొట్టుకుపోతున్న నేపథ్యంలో సీఐటీయూ ప్రజల్లో ప్రత్యామ్నాయ సంస్కృతిని పెంపొందించేందుకు మేడే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించింది. పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజల్ని ఆకర్షించాయి.

సాంస్కృతిక రంగంలో పోరాటం



ఆర్థిక దోపిడీ, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతునే సాంస్కృతిక రంగంలోనూ ప్రత్యామ్నాయ సంస్కృతిని పెంపొందించేందుకు సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాలు జరిగాయి. సంగారెడ్డి పట్టణంలో వందలా మంది మహిళలు, కార్మికులు, పిల్లలు, యువకులు పాల్గొన్నారు. అలరించే, ఆలోచింపేచేసే విధంగా శ్రమ సంస్కృతిని పెంపొందించే కార్యక్రమాలు జరిగాయి. కార్మికులు శ్రమ చేయడమే కాదు తాము ఆడగలం, పాడగలం, మాట్లాడగలం అంటూ ఆటా-పాటా-మాటా ద్వారా నిరూపించారు. వారోత్సవాల జయప్రదం కోసం కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు.
- ఎం.యాదగిరి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి

నేడు ముగింపు సభలు, ర్యాలీలు..

మేడే వారోత్సవాల ముగింపు సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం సభలు, ర్యాలీలు నిర్వహించేందుకు సీఐటీయూ ఏర్పాటు చేసింది. జెండా విష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ముగిసినందున మేడే ప్రాధాన్యత, ప్రత్యామ్నాయ సంస్కృతి, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగంలో నిర్వహించాల్సిన పోరాటాల గురించి సీఐటీయూ నాయకులు ఈ సభల ద్వారా ప్రజలకు వివరించనున్నారు. సంగారెడ్డి పటణంలో భారీ ర్యాలీ నిర్వహించి నటరాజ్ థియేటర్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు ముఖ్య అతిథిగా హాజరుకా నున్నారు. పటాన్‌చెరులో నిర్వహించే సభకు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లిఖార్జున్ పాల్గొంటారు. సిద్దిపేట, మెదక్ జిల్లాలోనూ పట్టణ, మండల కేంద్రాల్లో ర్యాలీలు, సభలు నిర్వహించనున్నారు. ఈ సభల్లో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి, జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, కోశాధి కారి బాస్కర్, మెదక్ జిల్లాలో జిల్లా కార్యదర్శి బసవరాజ్, అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, కోశాధికారి నర్సమ్మ పాల్గొంటారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వారోత్సవాలు సక్సస్‌గా నడిచాయి. సంగారెడ్డి పట్టణంలో స్థానిక సిద్దార్థ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన మేడే శిబిరంలో ఏడు రోజుల పాటు వివిద సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. మహిళలు, యువతులు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. పిల్లలు, పెద్దలు డ్యాన్స్‌లు చేశారు. వివిద నృత్య ప్రదర్శనలిచ్చారు. పాటలు పాడారు. కోలాట స్టెప్పులు, ధాండ్య దరువులతో ఆడిపాడారు. విద్యార్థులు పోటీల్లో పాల్గొని బహుమతులు పొందారు. యువత కోసం వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించగా అనేక మంది పాల్గొన్నారు. గెలుపొందిన వాళ్లకు బహుమతులిచ్చారు. మేడే ఉత్సవాల కమిటీ కన్వీనర్ ఎం.యాదగిరి ఏడు రోజుల పాటు మేడే వారోత్సవాల నిర్వహణ బాధ్యతలు చూశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి. మల్లేశం, జిల్లా కార్యదర్శి జి.సాయిలు, సీపీఐఎం జిల్లా కార్యదర్శి జయరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్, వ్యకాస జిల్లా కార్యదర్శి ఎం.నర్సింహులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ పాల్గొన్నారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లిఖార్జున్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. సంగారెడ్డిలో జరిగిన కార్యక్రమాలనికి చుట్టుపక్కల వాళ్లే కాకుండా పట్టణంలోని వివిద కాలనీలకు చెందిన మహిళలు, కార్మికులు, పిల్లలు పెద్దఎత్తున పాల్గొన్నారు. సదాశివపేట, జహీరాబాద్, పటాన్‌చెరు, అమీన్‌పూర్, ఆందోల్, నారాయణఖేడ్, బీరంగూడంలో ఏర్పాటు చేసిన మేడే శిభిరాల వద్ద ఏడు రోజుల పాటు వివిద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని ఆడిపాడారు. సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని ఎండాకాలం అయ్యే వరకు నిర్వహించనున్నారు. ముగ్గుల పోటీలు, నృత్యాలు, డ్యాన్సులు, పాటలు, ఆటల వంటి కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు బతుకమ్మ ఆడారు. వివిద కార్యక్రమాల్లో పాల్గొన్న 40 మందికి బహుమతులు అందజేశారు. దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనతిభూమిరెడ్డి, ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ చంద్రకళ, టీఎస్‌సీపీఎస్‌ఈయూ మెదక్ జిల్లా అధ్యక్షులు బిక్కనూరు ఎల్లయ్య హాజరై బహుమతులు అందజేశారు. సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్‌నగర్, సీపీఐఎం కార్యాలయం సెంటర్‌లో మేడే వారోత్సవాల శిబిరం వద్ద ముగ్గుల పోటీలు, ఆటలు, పాటల వంటి కార్యక్రమాలు నిర్వహించారు. చేర్యాల, కొమురవెల్లి మండల కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలో బతుకమ్మ, ముగ్గుల కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నర్సాపూర్, రామయంపేటలోనూ మేడే సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

















చివరి గింజ వరకూ కొంటాం..

నవతెలంగాణ-కొండపాక

రైతు పండించిన చివరి గింజ వరకూ వడ్లు కొంటాం అని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. శనివారం ఉమ్మడి కొండపాక మండలంలోని కుకునూరుపల్లి, మంగోల్, లకు డారం, తిమ్మారెడ్డిపల్లి, వెలికట్ట గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగ కుండా చివరి గింజ వరకు కొనాలని తమకు ఆదేశించారన్నారు. రానున్న కాలంలో బీఆర్ఎస్ జాతీయ స్థాయిలో రైతు శ్రేయస్సు కోసం పోరాటం చేస్తు ందని, దేశంలో ఉన్న రైతుల సంక్షేమమే ధ్యేయంగా భారత రాష్ట్ర సమితి ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మెన్ పిష్క అమరేందర్, బీఆర్ఎస్ ఉమ్మడి మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, ఆర్ బి ఎస్ కోఆరి్డనేటర్ రాగల దుర్గయ్య, ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు దోమల ఎల్లం, సర్పంచ్‌లు పోల్కంపల్లి జయంతి నరేందర్, కిరణ్ కుమార్ చారి, కనకవ్వ ఐలయ్య, మల్ల మారి రవీం దర్, అమ్ముల రమేష్ బాబు, ఎంపీటీసీలు చింతల సాయిబాబా, భూములు గౌడ్, హరిత సంతోష్ రెడ్డి, పిఏసి ఎస్ డైరెక్టర్లు నరసింహ చారి, బూర్గుల సురేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



లేబర్ కోడ్ రద్దు కోసం పోరాడాలి

నవతెలంగాణ-నర్సాపూర్

కేంద్రంలోని నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక, కార్మికులకు నష్టం చేసే విధా నాలు తీసుకువచ్చి, కార్మికుల నడ్డి విరుస్తుందని, సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు, ఎ. మల్లేశం అన్నారు. శనివారం మేడే వారోత్సవాలో భాగంగా, సీఐటీయూ కార్యాలయం వద్ద, ముగింపు సభను, సీఐటీయూ కడారి నాగరాజు అదక్షతన నిర్వహించారు .ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మల్లేశం మాట్లా డుతూ, మేడే అంటే పనిగంటలకు, వెట్టిచాకిరి వ్యతిరేకంగా, పోరాటం చేసిన గొప్ప విప్లవ పోరాటమని గుర్తుచేశారు. కార్మికులు అనేక పోరాటాలు చేసి, సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను ,బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చుతుందన్నారు. దేశంలోని అనేక ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రయివేట్ శక్తులకు అప్పగిస్తూ, చికటిదారులో వారితో దోస్తీ చేస్తుందన్నారు. మేడే స్పూర్తిగా కేంద్రం చేస్తున్న, కార్మిక వ్యతిరేక విధానాలకు ,కొత్తగా తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ విధాన రద్దుకు, కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడే ఉత్సవ కమిటీ సభ్యులు కడారి నాగ రాజు, శేఖర్, విష్ణువర్ధన్ , రమేష్ , బాలు, నందం, మహేష్, అశోక్ పాల్గొన్నారు



కార్మిక వ్యతిరేక విధానాల పై పోరాడాలి

నవతెలంగాణ-చేర్యాల

ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై మే డే స్పూర్తితో పోరాటాలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అంగడి బజారులో జరుగుతున్న మేడే వారోత్సవాల శిబిరంలో శనివారం మేడే ప్రతిమకు కొంగరి వెంకట మావో, వ్యవసాయ కార్మిక సంఘం చేర్యాల పట్టణ కార్యదర్శి బోయిని మల్లేశం పూలమా లవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ.. నాడు కార్మికులను కంపెనీ యజమానులు రోజుకు 14 నుండి 18 గంటల పాటు పనిచేయించుకుని సరియైన వేతనాలు ఇవ్వకుండా నిరంకుశంతో వ్యవహరిస్తూ వెట్టి చాకిరి చేయించుకున్నారని, దీనిని సహించలేక కార్మికులు ఏకమై తమ ప్రాణాలను త్యాగం చేసి పోరాడి 8 గంటల పని సాధించుకున్న రోజే మే ఒకటి మేడే దినోత్సవం అని అన్నారు. అయితే ఈ పోరాటం నేటి కార్మికులకు తెలియకుండా ఉండడం కోసం మన పాలకులు.. కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారన్నారు. ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచుతూ కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. మేడే చరిత్రను నేటి కార్మికులు తెలుసుకొని నేటి పాలకులపై మేడే అమరవీరుల స్పూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రజా సంఘాల నాయకులు బండ కింది అరుణ్ కుమార్, రాళ్లబండి నాగరాజు, శ్రీహరి, ఆముదాల నర్సిరెడ్డి, ముస్త్యాల ప్రభాకర్, రాళ్ల బండి భాస్కర్, మేడిపల్లి చందు, స్వర్గం శ్రీకాంత్, రేపాక కుమార్, ఎస్డి హస్గర్, గుండ్ర రవీందర్, ఆముదాల రం జిత్ రెడ్డి, రాములు, చంద్రం, భోకురు చిన్న మల్లారెడ్డి, ఇప్పకా ల శోభ, ఎర్రబోసు అశోక్, శ్రీరాములు, నక్క బాలరాజు, , విష్ణు, ధోనికల కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.



బాలల వికాసానికి గేయాలు దోహదపడుతాయి

నవతెలంగాణ-సిద్దిపేట

బాలలను మంచి మార్గం వైపు పయనించేందుకు గేయాలు దోహదపడుతాయని బాలసాహిత్య రచయిత మిట్టపల్లి పర్శరాములు అన్నారు. శుక్రవారం సిద్దిపేటలో జరిగిన ప్రతి నెల మన బాలసాహిత్యం కార్యక్రమంలో ప్రముఖ బాలసాహిత్య రచయిత కన్నెగంటి వెంకటయ్య రచించిన చిటికెలు బాలగేయ సంపుటిని పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల వికాసానికి గేయాలు ఎంతో అవసరమని, అందుకు మాత్రానుగుణంగా, పాడుకోవడానికి అనువుగా గేయాలు ఉంటే ఎక్కువ విషయాలు బాలలు అవగాహన చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కవులు ఉండ్రాళ్ళ రాజేశం, శ్రీచరణ్ సాయిదాస్, బెజుగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు....

పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

సద్దితిన్న రేవు తలవాలని, మీరు కబ్జాలో ఉన్న భూమిపై సర్వహక్కులు కల్పించిన సీఎం కేసీఆర్‌ను, పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేటరూరల్ వెంకటాపూర్-18, నారాయణరావుపేట మండలం ఇబ్రహీంపూర్-12, గుర్రాలగొంది-8 మంది లబ్దిదారులకు పీఓటీ భూ సమస్య పరిష్కారం చేసి స్థల ధృవీకరణ పత్రాలు అందజేశారు. అలాగే బుస్సాపూర్ గౌడ సంఘం, వెంకటాపూర్ హమాలి సంఘ భవనాలకు కేటాయించిన స్థల, కుల సంఘ ధృవీకరణ పత్రాలు అంది ంచారు. అదే విధంగా గుర్రాలగొంది గ్రామానికి చెందిన ఖాతా రాములు విద్యుత్తు షాక్ తో మృతి చెందగా రాములు భార్య పోచవ్వకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా బాండ్ అంద జేశారు. ఈ మేరకు సిద్దిపేట రూరల్ మండలంలో 22 మంది, నారాయణరావుపేట మండలంలో 04 మంది లబ్దిదారులకు మొత్తం 26 మందికి రూ.26 లక్షల 03 వేల 061 విలువ కలిగిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు అందించారు. కాగా ఇర్కోడ్ గ్రామంలో ఒక్కరికి 59జీఓ కింద క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్ కాపీ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలిసి, తెలియక అసైన్డు భూమి కొన్న వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు ఎదురవ్వడం, పలువురి భూమి కాస్తులో ఉన్నదని, తమ దృష్టికి వచ్చిందని, రోజుల తరబడి రెవెన్యూ ఆఫీసు ల చుట్టూ తిరిగితే కానీ పనిని, మీ గ్రామానికే అధికారులు, ప్రజాప్రతినిధులను పంపించి మీ భూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం చేయించినట్లు తెలిపారు. ఇక ఇవాళ్టి నుంచి మీ భూమికి సర్వ హక్కులు చేకూరాయని, మీరు హక్కుదారులుగా మారారని, భూమి పట్టా చేసి మంజూరు పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, ఆసరా పింఛన్లు, మిషన్ భగీరథ, తదితర ఎన్నో సంక్షేమ పథకాలు అందించి పేద ప్రజానీకానికి సీఎం కేసీఆర్ అండగా నిలిచారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఏలా మారిందో.. మీరే గమనించాలని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో సబ్ కోర్టు కోసం భవన పరిశీలన



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో సబ్ కోర్టు ఏర్పాటు ప్రక్రియలో భాగంగా శనివారం జిల్లా జడ్జి శశిధర్ రెడ్డి, సంగారెడ్డి ఆర్డీవో నగేష్, జిన్నారం తాసిల్దార్ దశరథ్ సింగ్ రాథోడ్, సిఐ వేణు కుమార్,ఎస్సై విజయరావ్, సర్పంచ్ అంతిరెడ్డిగారి లావణ్య శ్రీనివాస్ రెడ్డిలు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అనువైన భవన సముదాయ పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానికంగా గల పాత జిల్లా పరిషత్ హై స్కూల్ భవన సముదాయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిన్నారంసర్పంచ్ అంతిరెడ్డిగారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి బృందం,తాసిల్దార్ దశరథ్ సింగ్ రాథోడ్‌లు పాత జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణం గదులు తదితర అంశాలపై జిల్లా జడ్జి శశిధర్ రెడ్డికి, ఆర్డీఓ నగేష్‌లకు వివరించారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో మండల కేంద్రమైన జిన్నారంలో త్వరలో సబ్ కోర్ట్ ఏర్పాటు కానున్నట్లు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు సర్పంచ్ అంతిరెడ్డి గారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, వార్డు సభ్యులు శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు బ్రహ్మేందర్ గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలి

నవతెలంగాణ-సదాశివపేట

కార్మిక వర్గ హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో కార్మికులందరూ ఐక్య పోరాటాలు నిర్వహించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేషం పిలుపునిచ్చారు. మేడే వార్షికోత్సవాల్లో భాగంగా సదాశివపేటలోని పీఎస్ఎంఎల్ కాలనీలో మేడే స్థూపాన్ని ఏర్పాటు చేసి గత ఐదు రోజులుగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన ముగింపు సభ నిర్వహించంగా.. మల్లేశం పాల్గొని మాట్లాడారు. ఎక్కువ మంది కార్మికులు ఉన్న ఈ కాలనీలో మేడే స్థూపాన్ని ఏర్పాటు చేసి గత ఐదు రోజులుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన సదాశివపేట సీఐటీయూ కమిటీని అభినందించారు. కార్మికులను చైతన్యవంతం చేయడానికి, వారి హక్కుల రక్షణ కోసం సీఐటీయూ అనేక రకాలుగా కృషి చేస్తున్నదన్నారు. కార్మికులకు అనేక చట్టాలు ఉన్నప్పటికీ.. పరిశ్రమల యజమానులు అమలు జరపడం లేదన్నారు. ప్రశ్నించే తత్వం, హక్కుల రక్షణకు నిలబడే విధంగా కార్మిక వర్గం తయారు కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శి జి. జయరాజ్ మాట్లాడుతూ.. కష్టజీవులు, శ్రమజీవులు శ్రమించి పనిచేసే వాళ్ళ అందరూ జరుపుకునే పండుగ మేడే అన్నారు. కార్మికు చట్టాలను పాలకవర్గాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా తయారుచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సదాశివపేట నాయకులు సోఫీదాస్, జాన్, నీలం మల్లేశం సంతోష్ కుమార్, బొబ్బిలి రాజయ్య, శేఖర్, రమేష్ రెడ్డి, కృష్ణమూర్తి, నాగరాజు, మంగ, రుక్కమ్మ, ప్రమీల, సంతోష, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జిన్నారంలో నేడు రైతుల సమావేశం

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని రైతు సోదరుల ప్రత్యేక సమావేశాన్ని నేడు(ఆదివారం) నిర్వహించ తలపెటినట్టు ఆత్మ కమిటీ డైరెక్టర్ దుబ్బాక మహేష్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిన్నారంలోని గరీబ్ షావలి దర్గా దగ్గర ప్రారంభించిన వడ్ల కొనుగోలు కేంద్రం దగ్గర ఈ సమావేశం ఉంటుందన్నారు. రైతు సోదరులందరూ ఉదయం 9:30 గంటల లోపు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.



బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

నవతెలంగాణ-సదాశివపేట

ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతన్న బీజేపీ మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.ప్రకాష్ రావు పిలుపునిచ్చారు. 'ఇంటింటికి సీపీఐ' ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం సదాశివపేటలో నిర్వహించిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశాన్ని ఏలిన 13 ప్రధాన మంత్రులు కలిసి చేసిన అప్పుకు.. రెట్టింపు అప్పును మోడీ ఒక్కడే చేశాడని దుయ్యబట్టారు. దేశాన్ని అన్ని రంగాల్లో దివాళ తీయించాడని ఆరోపించారు. దేశ సంపదను మొత్తం తన ఆప్త మిత్రులైన అదానీ, అంబానీలకు అప్పనంగా కట్టబెట్టారన్నారు. దేశంలో ఏ ఒక్కరికి ఉద్యోగం రాలేదని.. కొత్తగా పరిశ్రమలు కూడా ఏర్పాటు కాలేదన్నారు. నిత్యం మతక ల్లోలాను సృష్టించి.. హిందూ, ముస్లింల మధ్య కలహాలు పెట్టి పబ్బం గడుపుకుంటాన్నాడని ఎద్దేవా చేశారు. అలాంటి మోడీని గద్దె దించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం తాజుద్దీన్, రహిమాన్, షఫీ, సీపీఐ సదాశివపేట పట్టణ కార్యదర్శి పి. వినోద, ఏఐటీయూసీ మండల నాయకులు సిఎస్ శంకరప్ప, సునీత, మాదూ నగర్ ఇన్చార్జ్ సాధకలి, రమేష్, మహిళా సమాఖ్య నాయకురాలు లక్ష్మి, తుమ్మపూడి బుజ్జమ్మ పూలమ్మ రత్నం, చింత గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

- జేపీఎస్‌ల సమ్మెకు సీపీఐ(ఎం), యూటీఎఫ్ నాయకుల మద్దతు





నవతెలంగాణ-సంగారెడ్డి,నారాయణఖేడ్, జహీరాబాద్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్, యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.శ్యామ్‌లు వేర్వేరుగా డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన సమ్మెలో జయరాజు, నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగిన సమ్మెలో మాణిక్, జహీరాబాద్ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో శ్యామ్‌లు వేర్వేరుగా పాల్గొని.. సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం గత 9 రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నా. ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. గ్రామాల్లో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న వారిని కనీసం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఓపీఎస్‌లను జేపీఎస్‌లగా మార్చి.. 4 ఏండ్ల కాలాన్ని సర్వీస్ సమయంగా భావించాలన్నారు. మరణించిన జేపీఎస్‌ల కుటుంబాల నుంచి కారుణ్య నియామకాలు చేపట్టాలని, అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్ ఇవ్వాలన్నారు. జీఓ నెంబర్ 317 తో నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని, పరస్పర, స్పౌస్ బదిలీలకు వెంటనే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సంఘటితంగా పోరాడాలని, విజయం సాధించాలని ఆకాంక్షించారు. సంగారెడ్డిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. సాయిలు, నాయకులు పి.కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు రాజు, జిల్లా ఉపాధ్యక్షులు సుభాష్, పంచాయతీ కార్యదర్శులు బుచ్చి బాబు, వనజ, మల్లేశం, మహేందర్, వినీత్, సుమన్, ప్రభాకర్, నారాయణఖేడ్‌లో ఖేడ్ ఏరియా కమిటీ కార్యదర్శి చిరంజీవి, కొటారి నర్సింలు, గణపతి, జహీరాబాద్‌లో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శంయోద్దీన్, జిల్లా కార్యదర్శులు జగన్మోహన్, సిరాజుద్దీన్, ముకుంద, జిల్లా కమిటీ సభ్యులు గౌతమ్, శివశేఖర్, సుకుమార్, శ్యాంసుందర్, ప్రశాంత్ కుమార్, న్యాల్కల్ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, జహీరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి విటల్, ఝరాసంగం మండల ప్రధాన కార్యదర్శి నాగమణి, రాయికోడ్ మండల అధ్యక్షులు నర్సింలు, నారాయణఖేడ్ మండల ప్రధాన కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

బోరంచ మీదుగా సికింద్రాబాద్ వరకు బస్సు సర్వీస్

నవతెలంగాణ-నారాయణఖేడ్



బోరంచ మీదుగా సికింద్రాబాద్ వరకు నూతన బస్సు సర్వీస్‌ను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సౌకర్యార్థం గ్రామాల నుంచి రాష్ట్ర రాజధాని వరకు ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రస్తుత ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బోరంచ నల్లపోచమ్మ ఏడు వారాల ఉత్స వాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ మండల ఎంపీపీ జార మహిపాల్ రెడ్డి, ఖేడ్ మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, కల్హేర్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గా రెడ్డి, సిర్గాపూర్ మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు, మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పాటిల్, బాచేపలి పీఏసీఎస్ చైర్మెన్ సంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి



ఆదివారం 07 మే 2023

39 మంది ఏఆర్ కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లాకు చెందిన 39 మంది ఏఆర్ కానిస్టేబుల్‌లకు హెడ్ కానిస్టేబుల్స్‌గా పదోన్నతి కల్పిస్తూ సంగారెడ్డి జిల్లా ఎస్పీ యం. రమణ కుమార్ ఉత్తర్వులు వెలువరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..గత కొంత కాలంగా ప్రమోషన్స్ గురించి ఎదురు చూస్తున్న కానిస్టేబుల్స్‌కు హెడ్-కానిస్టేబుల్‌గా ప్రమోషన్స్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారన్నారు. కోవిడ్ వంటి ఎన్నో విపత్కర పరిస్థితులలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సోషల్ సర్వీస్ చేస్తూ, తమ విధులను సక్రమంగా నిర్వహించి, సుదీర్ఘ సర్వీసులో ఎలాంటి రిమార్క్ లేకుండా తమ భాధ్యతను నిర్వర్తించి, హెడ్-కానిస్టేబుల్స్ గా పదోన్నతిపొందడం అభినందనీయమన్నారు. హెడ్ కానిస్టేబుల్ ప్రమోషన్ తో భాధ్యత మరింత పెరిగిందని గుర్తుచేశారు. పదోన్నతి పొందిన సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేసారు.



డిఈఓకు శుభాకాంక్షలు తెలిపిన శివశంకర్‌రావు

నవతెలంగాణ-హత్నూర

సంగారెడ్డి జిల్లా డీఈఓగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎస్.వెంకటేశ్వర్లును సంగారెడ్డి జిల్లా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బి.వి.శివ శంకర్‌రావు శనివారం సంగారెడ్డిలోని జిల్లా కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యాభివృద్ధికై కృషి చేయాలని.. జిల్లాస్థాయిలో పాఠశాలలో ఉన్న సమస్యలను తీర్చాల్సిందిగా డిఈఓకు శివశంకర్ రావు విజ్ఞప్తి చేశారు.



కుంభమేళా హారతీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

నవతెలంగాణ-నారాయణఖేడ్

న్యాల్కల్ మండలంలోని రాఘపూర్ గ్రామ మంజీరా నది పుష్కర ముగింపులో భాగంగా శనివారం సోమయప్ప మహారాజ్ భార్గిపూర్ అవధూత్ గిరి మహారాజ్‌తో నదీ తీరమున హారతి ఇచ్చిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోల సంజీవ రెడ్డి, టీపీసీసీ సభ్యులు నరోత్తం, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. మంజీరా గరుడ గంగా ఉత్సహంలో పాల్గొన్న అశేష జనసమూహానికి శుభాకాంక్షలు తెలిపారు. కాశీ పీఠాధిపతిని సన్మానించారు. ఎస్ ఆర్ దంపతులు విఠల్ రెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, పీఏసీ ఎస్ చైర్మె న్ శంక ర్‌సెట్,మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ పల్లవి పరుశరామ్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



మాల మహానాడు పివి రావు ఆర్గనైజేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా గానం సుజాత

నవతెలంగాణ-సంగారెడ్డి

మాల మహానాడు పివి రావు ఆర్గనైజేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా గానం సుజాతకు నియామక పత్రాన్ని ఆ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చెరుకు రామచందర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ పితామహుడు, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని, వారి సిద్ధాంతాలను, ఆశయాలను ఆచరిస్తూ ముందుకు తీసుకుపోతానన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకంగా, మాలల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. మాలల హక్కుల కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన పివి రావు ఆశయ సాధన కోసం కృషి చేస్తానన్నారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను అదుకోవాలి

నవతెలంగాణ-జహీరాబాద్

అకాల వర్షాలకు పంట నష్టపోయి బాధపడుతున్న రైతులను తక్షణమే ఆదుకోవాలని టీజేఎస్ నాయకులు ఆశప్ప డిమాండ్ చేశారు. శనివారం జహీరాబాద్ ఆర్డిఓ, అగ్రికల్చర్ ఆఫీసర్ ఏడిఏలను కలిసి నష్టపోయిన రైతుల గురించి వివరించి వినతిపత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాల కారణంగా పంట నష్టం జరిగిన పొలాల్లో ప్రత్యేకంగా సర్వేలు నిర్వహించి రైతులకు జరిగిన నష్టపరిహారాన్ని తక్షణమే పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాలకారణంగా నష్టపోయిన పంట పొలాలను గుర్తించి తక్షణమే నష్టపరిహారం అందే విధంగా చూడాలన్నారు. తక్షణ సాయం కింద ఎకరానికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఝరాసంఘం మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, కోహిర్ మండల అధ్యక్షుడు అలిమ్, రైతు నాయకులు రాజు రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్, సందీప్, వీరారెడ్డి, ఆరిఫ్ పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పుల్కల్

వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పుల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి అన్నారు. మండల కేంద్రంలోని పుల్కల్‌లో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని శనివారంఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రైవేటు వడ్డీ వ్యాపారులకు విక్రయించకుండా.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. అలాగే కేంద్రాల వద్ద రైతులకు కావాల్సిన కనీస వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ ఉపసర్పంచ్ కల్లపల్లి నర్సింలు, ఐకెపి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జాతరకు ముస్తాబైన ఎల్లమ్మ దేవాలయం



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని వెండికోల్ గ్రామంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం జాతర సందర్భంగా విద్యుత్ దీపాలతో కళకళలాడుతున్నది. రేపటి నుంచి 10వ తేదీ వరకు జాతరను ఘనంగా నిర్వహించ నున్నట్టు సర్పంచ్ పల్లవి జైరాం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. ఈ ఉత్సవాలకు మండల ప్రజలే కాకుండా ఇతర మండలాల నుండి భారీ ఎత్తున భక్తులు వస్తారన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగొద్దు

- ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి
- రైస్ మిల్లర్లు సహకరించాలి
- అదనపు కలెక్టర్ వీరారెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం ఆయన టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతవారం పది రోజుల నుంచి అకాల వర్షాలు కురవడంతో అటు రైతులకు ఇటు కొనుగోలు ప్రక్రియకు ఇబ్బందులు ఎదురయ్యా యన్నారు. రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు కొను గోలు చేస్తామని, ఆందోళన పడవద్దని రైతులకు ధైర్యం చెప్పాలని అధికారులకు సూచించారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా కోతలు పూర్తయిన వెంటనే రైతులు ధాన్యం ఆరబెట్టి నిర్దేశిత తేమ శాతం మేరకు తీసుకువచ్చేలా వ్యవసాయ విస్త రణ అధికారులు రైతులను చైతన్య పరచాలన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులు సరిపడి నన్ని ఉండేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రం వారిగా అందు బాటులో ఉన్న టార్పాలిన్ల వివరాలను సేకరించాలని వ్యవసాయ అధి కారికి సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో వర్షాలకు ధాన్యం తడవకుండా అవస రమైనన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాకు 1550 కొత్త టార్పా లిన్లు వచ్చాయని, వాటిని అన్ని కొనుగోలు కేంద్రాలకు పంపాలని మార్కెటింగ్ అధికారికి సూచించారు. అదేవి ధంగా కొనుగోలు కేంద్రాలలో ప్యాడి క్లీనర్లు, వేయింగ్ మిష న్లు బాగుండేలా చూసుకోవాలన్నారు. ఏఈఓలు అన్ని వేళలా అందుబాటులో ఉండాలని, తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను ఉదయం వేళలో సందర్శించి ధాన్యం తేమ శాతం పరిశీలించాలన్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలన్నారు. వ్యవసాయఅధికారులు క్షేత్ర పరిధికి వెళ్లి ఎప్పటికప్పుడు రైతులకు సలహాలు, సూచనలు చేస్తూ రైతులను చైతన్య పరచాలన్నారు. తడిచిన ధాన్యాన్ని కొను గోలు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచిం చారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు దాన్యం తరలింపు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఎక్కడా హమాలీల కొరత ఉండరాదన్నారు. రైస్ మిల్లర్లు వచ్చిన ధాన్యం వెంట వెంటనే దించుకోవాలని, అధిక సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు. వంద శాతం ట్యాబ్ ఎంట్రీ జరగాలని, ట్రక్ షీట్స్ రాయాలని స్ప ష్టం చేశారు. సివిల్ సప్లైస్ డీఎస్ఓ, డి ఎం అప్రమత్తంగా ఉండాలని, అన్ని రైస్ మిల్లులను తనిఖీ చేయాలని సూచిం చారు. రైతులు సంయమనం పాటించాలని, అధికారులు ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా సాఫీగా కొనుగోళ్లు జరిగేలా సమిష్టిగా పనిచేయాలని కోరారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, డీఎస్ఓ వనజాత, సివి ల్ సప్లై డిఎం సుగుణ భాయ్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి నరసింహారావు, జిల్లా మార్కెటింగ్ అధికారి, డిసిఓ, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



వేసవి నువ్వుల పంట పరిశీలన

నవతెలంగాణ-ఝరాసంగం

ఝరాసంగం గ్రామంలో యాసంగిలో సాగు చేసిన 9 ఎకరాల నువ్వుల పైరును జహీరాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటల మార్పులో భాగంగా వానాకాలంలో పత్తి సాగు చేసిన తర్వాత నీటి వసతి ఉన్న రైతులు జొన్న, మొక్కజొన్న, సోయ రాబీన్, నువ్వుల సాగు చేసుకొని అదనపు ఆదాయంతో పాటు భూసారాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రస్తుతం నువ్వు ల పంట గింజ గట్టిపడే దశలో ఉన్నదన్నారు. 75శాతం ఆకులు పసుపు రంగుకు మారగానే మనుషులతో కోతలు మొదలు పెట్టి ఎండబెట్టుకొని, దులుపుకోవలసిన అవసరం ఉంటుందన్నారు. ఆయన వెంటవ్యవసాయ విస్తరణ అధికారి సుకుమార్, ఆత్మ బి.టి.యం.చరణ్, రైతు సంగమేశ్వర్‌లు ఉన్నారు.

స్టీల్ బ్యాంకును ప్రారంభించిన చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మున్సిపల్ మెప్మా గ్రూప్ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయంలో మహిళా గ్రూప్ సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న స్టీల్ బ్యాంకును మాజీ ఎమ్మెల్యే చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చింతా గోపాల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, మున్సిపల్ కౌన్సిలర్ లుఫ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లి గుండ్ల వీరేశం, నాయకులు ముబీన్,సమీ,నాసిర్,శ్రీశైలం, మెప్మ అధికారులు, మహిళా గ్రూప్ సభ్యులు, మున్సిపల్ ఏఈ రాజేష్ అధికారులు పాల్గొన్నారు.



రూ.3.56 కోట్లతో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలో ప్రత్యేక అభివృద్ధి(ఎస్‌డీఎఫ్) నిధుల ద్వారా రూ.3.56 కోట్ల వ్యయంతో దుర్గమ్మ గుడి నుంచి అయ్యప్ప గుడి వరకు చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలకు పట్టణాలకు మహర్దశ వచ్చిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మునిస్పల్ కమిషనర్ కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, మున్సిపల్ కౌన్సిలర్ లు పులిమామిడి రాజు, ఇంద్ర మోహన్ గౌడ్, చౌదరి ప్రకాష్, విద్యాసాగర్ రెడ్డి, శ్రీనివాస్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు అంజయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్ల న్న, పట్టణ ప్రధాన కార్యదర్శి వీరేశం, మైనారిటీ నాయకులు ముబీన్, సమీ, నాసిర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

57 మంది దళితులకు పట్టా పాసు పుస్తకాల పంపిణీ

- రూ.1.63 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-రామచంద్రాపురం



గత 40 ఏండ్లుగా అపరిష్కృతంగా ఉన్న వెలిమల దళితుల భూముల సమస్యను పరిష్కరించి, వారి కలను సాకారం చేశామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన బుడగ జంగాల కమ్యూనిటీ హాల్, మూడు లక్షల 50 వేలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్, రూ.50 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును శనివారం ప్రారంభించారు. రూ.20 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవనం, రూ.70 లక్షలతో చేపట్టనున్న యూజీడీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామంలోని సర్వే నంబర్ 434లో 40 ఏండ్ల క్రితం గ్రామంలోని దళితులకు పంపిణీ చేసిన భూమికి సంబంధించి 57 మంది లబ్ధిదారులకు పట్టా పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. 40 ఏండ్లుగా అపరిష్కృతంగా ఉన్న దళితుల భూమి పట్టాలకు సంబంధించి తన హయాంలో పరిష్కారం కావడం సంతోషకరమన్నారు. ఆరేండ్లుగా వివిధ స్థాయిల్లో చర్చించి, ప్రభుత్వాన్ని ఒప్పించి 36 ఎకరాల భూమిని 57 మంది రైతులకు పట్టా పాస్ పుస్తకాలు అందించడం జరిగిందన్నారు. వందల కోట్ల రూపాయల విలువైన భూమిని జాగ్రత్తగా కాపాడుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రతి పేదవాడి జీవితంలో ఆనందం నింపాలన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. అవినీతికి తావు లేకుండా పూర్తి పారదర్శకతతో పనులు చేస్తున్నామన్నారు. వెలిమల పరిధిలోని రెండు వార్డుల పరిధిలో రూ.9 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. బుడగ జంగాల కోరిక మేరకు రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మించి అందించామన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రతీరోజు ప్రభుత్వాన్ని అపరపరిచే కుట్రలతో, అసంబద్ధ ఆరోపణలతో ఉనికి కోసం ప్రయత్నాలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీలకు ప్రజలు బుద్ధి చెపాలని కోరారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీకి నిండు మనస్సుతో పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. దళితులకు పట్టా పాసు పుస్తకాలు అందించడంలో ఎమ్మెల్యే జీఎంఆర్ కృషి అభినందనీయమన్నారు. అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, తహసీల్దార్ జయ రాములు, వెలిమల కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, సుచరిత కొమరయ్య, మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు మానుకోకపోతే..

మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్

నవతెలంగాణ-నారాయణఖేడ్



కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధనాలు మానుకోకపోతే మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమెల మాణిక్ హెచ్చరించారు. నారాయణఖేడ్‌లోని అంబేద్కర్ భవనం వద్ద జరిగిన మేడే వారోత్సవాల ముగింపు సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందన్నారు. దీంతో ఎనిమిది గంటల పనిదినం రద్దు చేసి 14గంటల పనిదినం అమలు చేయాలని చూస్తున్నదన్నారు. కార్మికులకు సమ్మె హక్కు, యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా చేస్తుందన్నారు. కార్మికులకు ఉన్న సౌకర్యాలు హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదన్నారు. కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు తప్ప మరో మార్గం లేదన్నారు. మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకు కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు.



ఆటాపాటలతో అట్టహాసంగా మేడే వారోత్సవాలు..

మేడే వారోత్సవాల సందర్భంగా గత మూడు రోజులుగా ఆటా పాటలతో కార్మికులు, వారి కుటుంబాలు, పిల్లలు ఎంతో ఉత్సాహంగా గడిపారు. కాగా వివిధ పోటీలను నిర్వహించి.. విజేతలకు మేమోంటోలు అందజేశారు.. ప్రత్యామ్నాయ ప్రజా సాంస్కృతిని నిర్మించి దిశగా మేడే ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమేష్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు గణపతి, అంగన్వాడి మున్సిపల్, గ్రామ పంచాయతీ, ఆటో, ఆశా, హమాలీ, వివిధ సంఘాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మినరల్ నిధుల్లో కాజీపల్లికి అన్యాయం

- రూ.2.70కోట్లలో కేవలం రూ.10 లక్షలే కేటాయింపు
- కాజిపల్లి అభివృద్ధికి 60శాతం నిధులు కేటాయించాలి
- ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకుంటాం : ఎంపీటీసీ భార్గవ్



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మండలంలో మైనింగ్ ప్రభావిత గ్రామాలకు రెండు కోట్ల 70 లక్షల జిల్లా మినరల్ ఫౌండేషన్ నిధులు మంజూరు అయ్యాయని .. అయితే ఇందులో కాజిపల్లి గ్రామానికి కేవలం రూ.10 లక్షలు మాత్రమే కేటాయించి తీవ్ర అన్యాయం చేశారని స్థానిక ఎంపీటీసీ ఆకుల భార్గవ్ మండిపడ్డారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేటాయించిన రెండు కోట్ల 70 లక్షల్లో ఎక్కువగా నష్టపోతున్న కాజిపల్లి, మాదారానికి గ్రామాలకు వచ్చిన నిధుల్లో సరైన వాట కేటాయించలేదని విమర్శించారు. రెండు కోట్ల 70 లక్షల నిధుల్లో 15 గ్రామాలకు 29 అభివృద్ధి పనులకు కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కాజిపల్లి గ్రామంలో క్రషర్ల ద్వారా ప్రజలు తీవ్ర ఎదుర్కొంటుంటే కేవలం పది లక్షల నిధులు కేటాయించి ఎమ్మెల్యే వివక్ష చూపుతున్నారని ఘాటుగా విమర్శిం చారు. వచ్చిన నిధులను అన్ని గ్రామాలకు కేటాయించడంలో తమకు ఎలాంటి ఇబ్బంది లేదని కానీ ఎక్కువగా నష్టపోతున్న తమ గ్రామానికి 60 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి కాజిపల్లి గ్రామ ప్రజలు ఏవి ం అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ ప్రభావిత గ్రామాలకు కేటాయించిన నిధుల్లో సరైన న్యాయం చేసిన తర్వాతే గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు హాజరు కావాలని లేని పక్షంలో అడ్డుకుంటామని హెచ్చరించారు.

నిరుద్యోగ జంగ్ సైరన్‌ను విజయవంతం చేయాలి

- టీపీసీసీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంటు ఇంచార్జి గాలి అనిల్‌కుమార్

నవతెలంగాణ-అమీన్‌పూర్



సరూర్‌నగర్‌లో రేపు(సోమవారం) నిర్వహించనున్న నిరుద్యోగ జంగ్ సైరన్ సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి గాలి అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆయన కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై, పేపర్‌లీక్‌లకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిఆదేశాలతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత్‌జోడో కార్యక్రమానికి అనుగుణంగా రేపు హైదరాబాద్ సరూర్‌నగర్ గ్రౌండ్‌లో నిరుద్యోగ జంగ్ సైరన్ సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ప్రియాంక గాంధీ వస్తున్నారని.. కాబట్టి మెదక్ పార్లమెంట్‌లోని ప్రతీ గ్రామం నుంచి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ భృతి ఇస్తామంటూ 2018 ఎన్నికలకు ముందు ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. దాని ప్రకారం ఈ 51 నెలలకుగాను ఒక్కో నిరుద్యోగికి రూ.1.60 లక్షల నిరుద్యోగభృతి బాకీ ఉన్నదన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. తొమ్మిదేళ్ల పాలనలో ఉద్యోగాలెందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు.

వీఓఏల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు
- 20రోజులుగా కొనసాగుతున్న వీవోఏల నిరవధిక సమ్మె









నవతెలంగాణ-సంగారెడ్డి

ఐకేపీ వీవోఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని.. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు డిమాండ్ చేశారు. పలు సమస్యల పరిష్కారానికి వీవోఏలు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారానికి 20వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారికి సాయిలు మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో వీవోఏలు కీలక పాత్ర వహిస్తున్నరన్నారు. అలాంటి వారిని తక్షణమే సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. వారికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. డ్వాక్రా గ్రూప్ సభ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం, శ్రీనిధి డబ్బులు, పావుల వడ్డీ డబ్బులు చెల్లించాలన్నారు. కాగా వీవోఏల పోరాటానికి గ్రామ సమైక్య అధ్యక్షులు మాధవి, వివిధ గ్రామాల అధ్యక్షులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవిత భాగ్యలక్ష్మి, కాంతమ్మ అశోక్, అన్వర్, ఉమా, సుమలత, లక్ష్మి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద వీవోఏలు శనివారం చేపట్టిన సమ్మెలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రామచందర్ పాల్గొని.. వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తీర్చి ఎవ్వరూ రోడ్లపైకి రాకుండా చేస్తామని చెప్పిన సీఎం కేసీఆర్.. 2014 నుంచి నేటి వరకు ఉద్యోగుల సమస్యలను తీర్చకుండా ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. వీవోఏలను వెంటనే సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి.. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. వీవోఏలు సమ్మె చేస్తుంటే.. ఏపిఎం, సీసీలు పుస్తకాలు ఇవ్వాలని, బ్యాంకుకు రావాలని వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ పద్ధతి మానుకోవాలని..లేని యెడల డ్వాక్రా భవనం ముందు అధికారులను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షులు సంజీవులు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, లక్ష్మీ, సంగీత, అశ్విని,లక్ష్మీ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు

జోగిపేట : ఐకేపీ వీఓఏల న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించాలని బీఎస్పీ అందోలు నియోజకవర్గ ఇంచార్జి దుర్గయ్య డిమాండ్ చేశారు. వీవోఏలు చేస్తున్న నిరవధిక సమ్మెలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె న్యాయమైనదని.. ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. బీఎస్పీ పార్టీ తరపున సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏల మండలాధ్యక్షులు మల్లన్న, వీఓఏలు ఆంజనేయులు, విజయ, సునీత, సువర్ణ, లక్ష్మి, కవిత, వీంమని, అశోక్, చంద్రిక, హర్ష, వాసవి, బాలయ్య, పోచయ్య, సుప్రియ, అఫ్సర్, గోపాల్, రేణుక, మానస, భాగయ్య, ఫహీం, లాయక్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం వీవోఏలు నిరాహార దీక్ష చేపట్టి మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని.. రూ.26వేల కనీస వేతన జీతం చెల్లించాలని కోరారు. ప్రధానంగా విఏవోలపైన మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్ఎస్జీలకు విఎల్ఆర్ అభయ హస్తం డబ్బులు చెల్లించాలన్నారు. ఈనిరసనలో అమీన్పూర్ మండల అధ్యక్షురాలు ఎం స్రవంతి, కార్యదర్శి రమాదేవి, ఉపాధ్యక్షురాలు సోని, సహాయ కార్యదర్శి దుర్గ, సభ్యులు లావణ్య, ఇంద్రమతి, అనూష, సునీత, నరసమ్మ, వరలక్ష్మి, శివ లీల తదితరులు పాల్గొన్నారు.



పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రొసిడింగులు అందజేసిన ఎంపీ



నవతెలంగాణ- చేగుంట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తున్నారని మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. చేగుంట మండలం కర్ణంపల్లి గ్రామం షిరిడి సాయిబాబా ఆలయ ఆవరణలో శనివారం కిచెన్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ చేసి, రూ.5 లక్షల ప్రొసిడింగ్ కాపీని ఆలయ కమిటీ అధ్యక్షుడికి అందజేశారు. గ్రామ ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షల ప్రొసిడింగ్, బోనాల గ్రామం ముదిరాజ్ సంఘానికి రూ.5 లక్షల ప్రొసిడింగ్ కాపీలను అందజేస్తారు. అలాగే చేగుంట మండలం మక్క రాజుపేట మీదుగా గజ్వేల్ వెళ్లే రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు పనులు తొందరగా పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్, సర్పంచులు సంతోష్, అబ్రబోయిన మల్లయ్య, రాములు, బీఆర్ఎస్ నాయకులు రాములు గౌడ్, అశోక్ రెడ్డి, బాల శివయ్య, షిరిడి సాయిబాబా ఆలయ అధ్యక్షులు రమేష్ పాల్గొన్నారు.

మేడే వారోత్సవాల్లో బహుమతుల ప్రధానం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని కేవల్ కిషన్ భవన్ వద్ద శనివారం సాయంత్రం సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను అలరించింది. కూచిపూడి నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం, కెవిపిఎస్ నాయకులు అతిమెల మాణిక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు..

శేరిపల్లిలో ఘనంగా శ్రీ రేణుకామాత ఎల్లమ్మ వార్షికోత్సవాలు



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండలం లోని శేరిపల్లి గ్రామంలో శ్రీ రేణుకామాత ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వార్షికోత్సవాలలో భాగంగా శనివారం గణపతి హెూమం, రుద్రహెూమం నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అంకురార్పణ చేశారు. నవగ్రహ పూజ, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం గ్రామదేవతలకు పూజలు, భోనం సమర్పణ, సోమవారం అమ్మవారి పూజలు, గంగ భోనం, కాటమయ్య భోనం, మంగళవారం శ్రీ రేణుకమాత ఎల్లమ్మ కళ్యాణోత్సవం, ఓడి బియ్యం సమర్పణ, అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారు. బుధవారం పుట్ట ఎల్లమ్మ పూజలు నిర్వహించనున్నామని నిర్వహకులు తెలిపారు. వేద పండితులు సాయి శర్మ రామ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో వడ్డీలు చెల్లించి అధిక రుణాలు పొందాలి



బ్యాంక్ మేనేజర్ మురళీకృష్ణ

నవతెలంగాణ-నిజాంపేట్

తీసుకున్న రుణాలకు సకాంలో వడ్డీలు చెల్లించి అధిక రుణాలను పొందాలని గాగ్రామీణ వికాస బ్యాంక్ మేనేజర్ మురళికృష్ణ సూచించారు. మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శనివారం మండల గ్రామీణ వికాస బ్యాంక్ తెలంగాణ శాఖ మండల మహిళా సమైక్య సంఘాల ఆధ్వర్యంలో రైతుల పంట రుణాలు అలాగే మహిళ రుణాల వివరాలను తెలియజేశారు ఈ సందర్భంగా మేనేజర్ మురళి కృష్ణ మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలకు వడ్డీలు చెల్లించాలని అలాగే మహిళా రుణాలు కూడా ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకుని పావులవడ్డీ రుణాలను పొందాలన్నారు. సకాలంలో రెన్యువల్ చేసుకొని పలు రకాల రుణాలను బ్యాంకు నుండి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకటస్వామి, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్, సిసి స్వరూప, దూలం హేమలత, బ్యాంకు మిత్ర బాద్యులు మురళి కళావతి లక్ష్మీ కంసోవ్వ అశోక్ బుధయ్య శ్రీనివాస్ శంకర్ యాదగిరి అక్బర్ తదితరులు పాల్గొన్నారు

తాలు పేరుతో రైస్ మిల్లర్ల అధిక దోపిడి



ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిట్కుల సురేష్

నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని వివిధ రైస్ మిల్లర్లు రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యంలో అధిక దోపిడి నిర్వహిస్తున్నారని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిట్కాల సురేష్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి 41 కిలో తూకం వేయాల్సిన నిర్వాహకులు 42 కిలోలు తూకం వేస్తున్నారని ఆరోపించారు అదేవిధంగా కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటున్న రైస్ మిల్లర్ల యజమానులు తాలు, తరుగు, తడిసిన వడ్లు అంటూ క్వింటాలుకు 8 కిలోల మేర నిలువు దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అధికారులు గమనించి అధిక దోపిడి నిర్వహిస్తున్న మిల్లర్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అకాల వర్షాలతో ఇప్పటికే చాలావరకు రైతులు నష్టపోయారని గుర్తు చేశారు. కనీసం పెట్టుబడి రాని పరిస్థితుల్లో మిల్లర్లు రైతుల నుంచి దోపిడీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు దోపిడికి పాల్పడుతున్న మిల్లర్ల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

సమాచారాన్ని కంప్యూటర్‌లో పొందుపరచాలి



నవతెలంగాణ-మెదక్ రూరల్

పోటీ పరిక్షలకు సిద్ధమయ్యే విద్యార్థిని, విద్యార్థులకు అవసరమయ్యే అన్ని పుస్తకాలను, డిజిటలైజ్ చేసిన సమాచారాన్ని కంప్యూటర్ సిస్టమ్స్ ద్వారా అన్ని గ్రంథాలయాలలో ఉంచుతున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు చంద్రాగౌడ్ అన్నారు. శనివారం స్థానిక గ్రంథాలయ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ పాఠకుల అభిరుచి మేరకు మెదక్ పట్టణ కేంద్రంలో రెండున్నర కోట్ల రూపాయల వ్యయంతో అన్ని హంగులతో నిర్మిస్తున్న నూతన గ్రంథాలయ భవనం జులై నెలాఖరునాటికి పూర్తవుతుందన్నారు. ప్రస్తుతం రోజు 150 మంది వరకు యువత గ్రంథాలయానికి వస్తున్నారని, వారి అవసరాలకనుగుణంగా నూతనంగా నిర్మించే భవనంలో పురుషులు, స్త్రీలు, పిల్లలు, పెద్దలకు విడివిడిగా కూర్చుని పఠనం చేసే విధంగా రూపుదిద్దుతున్నామన్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ల కృషి వల్ల గత సంవత్సరం కోటి 23 లక్షల గ్రంథాలయ సెస్ రావడంతో గ్రంథాలయాల అభివృద్ధి, పటిష్టతకు కృషి చేస్తున్నామని, జిల్లా కేంద్రంలో భవన నిర్మాణానికి నిధులు వెచ్చిస్తున్నామని అన్నారు. నర్సాపూర్‌లో నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని, ఎలక్ట్రిషన్, ఫ్లోరింగ్ వంటి పనులు త్వరలో పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయనున్నామన్నారు. వెల్దుర్తిలో రూ.22.50 లక్షలతో నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించనున్నామన్నారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంశీ, సభ్యులు పాదాల సిద్దిరాములు, డీఈఓ రాధాకిషన్, వయోజన విద్య ఉప సంచాలకులు, సంస్థ సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, డీపీఆర్ఓ శాంతి కుమార్ పాల్గొన్నారు.

ఆడపడుచు వివాహానికి జెడ్పీటీసీ మహేష్ గుప్త ఆర్థికసాయం



నవతెలంగాణ-నర్సాపూర్

శివ్వంపేట మండలం లోని పాంబండ గ్రామానికి చెందిన దుబ్బ నర్సిములు కూతురు మహేశ్వరి వివాహానికి జిల్లా పరిషత్ ఆర్థిక, ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త రూ.5 వేల రూపాయల ఆర్థికసాయాన్ని శనివారం అందజేశారు. ఆర్థికసాయం చేయడమే కాకుండా నిత్యావసర సరుకులను కూడ అందించి ఆదుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మహేష్ గుప్త మాట్లాడుతూ పేదింటి పెళ్లిళ్లకు తనవంతు సహకారం తప్పకుండ అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాంబండ మాజీ సర్పంచ్ తార విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు యాదవ్, నర్సిములు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించేది ఎప్పుడు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి గాంధీ విగ్రహం వరకు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత రెండు నెలల క్రితం సీసీ రోడ్డు పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. దీంతో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యం లో మురికి కాలులపై ఉన్న కప్పులను తొలగించడంతో శనివారం ఒక వ్యక్తి అతని ద్విచక్ర వాహనంతో అదుపుతప్పి కాల్వలో పడి తీవ్ర గాయాలయ్యాయి. ఇకనైనా అధికారులు స్పందించి త్వరతగతిన సీసీ రోడ్లు ప్రారంభించి సైడ్ డ్రైన్ పైకప్పు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బియ్యాన్ని గోదాములకు తరలించాలి



నవతెలంగాణ-మెదక్ రూరల్

పెండింగ్‌లో ఉన్న 69,253 మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను రోజువారీ లక్ష్యం మేరకు మే నెలాఖరు వరకు డెలివరీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ రైస్ మిల్లర్లకు సూచించారు. శనివారం తన ఛాంబర్‌లో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్‌తో కలిసి కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీ, ప్రస్తుత యాసంగి ధాన్యం దిగుమతిపై రైస్ మిల్లర్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత యాసంగికి సంబంధించి సి.ఎం.ఆర్. అందజేయుటకు ప్రభుత్వం మే నెలాఖరు నాటికి గడవు పెంచనుందన్నారు. రైస్ మిల్లర్లకు ఇదొక మంచి అవకాశమన్నారు. పౌర సరఫరాల శాఖకు పెండింగ్ ఉన్న 36,527 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మరాడించి రోజు వారి లక్ష్యం మేరకు బియ్యాన్ని గోదాములకు తరలించవలసినదిగా రైస్ మిల్లర్లకు సూచించారు. గోదాములలో ధాన్యం దించుకొనుటకు అవసరమైన హమాలీలను ఏర్పాటు చేయవలసినదిగా కాంట్రాక్టర్ రమేష్‌ను ఆదేశించారు. అదేవిధంగా భారత ఆహార సంస్థకు పెండింగ్ ఉన్న 32,716 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మరాడించి రోజు వారి లక్ష్యం మేరకు సనత్ నగర్‌లోని గోదాములకు బియ్యాన్ని తరలించాల్సిందిగా బాయిల్డ్ రైస్ మిల్లర్లకు సూచించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు డెలివరీ చేయని రైస్ మిల్లులు 125 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. అట్టి మిల్లులను డిఫాల్టర్ జాబితాలో ఉంచడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మిల్లర్లు పురుషోత్త, వీరేశం తదితరు పాల్గొన్నారు.

మేడే వారోత్సవాల్లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు







నవతెలంగాణ-సంగారెడ్డి

మేడే వారోత్సవాల భాగంగా గణేష్ నగర్ శ్రద్ధ పాఠశాల ప్రాంగణంలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శనివారం కూచిపూడి, భరతనాట్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు జి.జయరాజ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు హాజరై మేడే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886 సంవత్సరంలో 8 గంటల పని విధానం సాధించేందుకు చికాగో నగరంలో లక్షలాదిమంది కార్మికులు పోరాడి, రక్తం చిందించిన రోజు మేడే అని అన్నారు. శ్రామిక చైతన్యం స్ఫూర్తిని రగిలించడం కోసం ఈ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కులమతాలకతీతంగా నిర్వహించుకునే పండుగ మేడే అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉండి వాటిని తిప్పి కొట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యాదగిరి, సురేష్, సంతోష్ శ్రీధర్ రైతు సంఘం నాయకులు యాదవ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధైర్యపడ వద్దు



జిల్లా అధికారి శ్రీనివాస్

నవతెలంగాణ-నర్సాపూర్

రైతులు ఎవరు అధైర్య పడరాదని తడిసిన వారి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించిన సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి కొనుగోలు క్రమం, తేమ శాతం, ధాన్యం యొక్క నాణ్యత, అక్కడి వసతులను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని తడిసిన ధాన్యమైన సరే చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులందరూ ధాన్యాన్ని ఆరబెట్టి, నాణ్యత ప్రమాణాలకు కనుగుణంగా తీసుకు వచ్చి క్రమ పద్ధతిలో సెంటర్లో అమ్ముకోవాలని సూచించారు. సెంటర్ల నుంచి ఏ రోజు ధాన్యాన్ని ఆ రోజు మిల్లుకు తరలిస్తూ, అదే రోజు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసి, రైతులకి సకాలంలో డబ్బులు వారి బ్యాంకు ఖాతాల్లో పడేలా చర్యలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహక సిబ్బందికి జిల్లా అధికారి శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం గౌరీశంకర్, గ్రామ సర్పంచ్ పద్మ శంకర్,, వార్డ్ మెంబర్ మోత్యా నాయక్, గ్రామ పెద్దలు బిక్కు నాయక్, తుకారాం, గన్య, ధనరాజ్ గ్రామ సంఘం కమిటీ మెంబర్లు నాగమణి ఉన్నారు.

ఐటీ శాఖ మంత్రిని వెంటనే తొలగించాలి



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణలో పేపర్ లీకేజ్‌లకు కారణమైన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం బిజెపి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధికారిక ప్రతినిధి నందా రెడ్డి హాజరై విలేకరులతో మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సీ పేపర్ లీకేజ్ చాలా బాధాకరమన్నారు. ఉద్యోగాల కొరకై పిల్లల తల్లిదండ్రులు కాయకష్టం చేసి చదివిపిస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర పన్ని పేపర్ లీకేజ్ చేసిందన్నారు. .అలాగే బండి సంజయ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంగారెడ్డిలో నిరుద్యోగ మార్చ్ కార్యక్రమాన్ని ఈ నెల 11 తారీఖున మధ్యాహ్నం మూడు గంటల నుంచి 8 గంటల వరకు నిరుద్యోగ మార్చి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి చదువుకున్న నిరుద్యోగులు హాజరు కావాలన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కచ్చితంగా తెలంగాణలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అతివృష్టి అనావృష్టి ఈ అకాల వర్షాలకు కారణంగారైతులు వేసిన వరి పంట చాలావరకు నష్టం వాటిల్లిం దన్నారు. రైతులు వేసిన అకాల వర్షాలకు పంట నష్టం వాటిల్లితే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రైతుల కోసం పసల్ బీమా పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. పంట నష్టం జరిగిన రైతుకు పూర్తి బీమా వర్తించేలా ఫసల్ బీమా పథకం ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పసల్ బీమా పథకానికి అమౌంట్ కట్టని కారణంగా చేత పంట నష్టపోయిన రైతన్నకి ఇన్సూరెన్స్ వర్తించదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని నీరుగార్చారని ఆరోపించారు..ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు రాజిరెడ్డి, కార్యదర్శులు చంద్రశేఖర్,శంకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి,కిసాన్ మోర్చా అధ్యక్షులు కిషన్,నాయక్ జిల్లా నాయకులు శ్రీనివాస్, బూత్ అధ్యక్షులుకుమార్,రాజు,ప్రశాంత్, పోచయ్య లారా,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

చింతల వెంకట్రాంరెడ్డి సేవలు అభినందనీయం

- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి
- ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి
- కొంతాన్ పల్లి లోఘనంగా వెంకట్రాంరెడ్డి జన్మదిన వేడుకలు







నవ తెలంగాణ-నర్సాపూర్

గ్రామాలలో ప్రతినిత్యం తన స్వంత డబ్బులతో శివ్వంపేట పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి చేపడుతున్న సేవ కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామంలో సీవీఆర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చింతల వెంకట్రాంరెడ్డి జన్మదిన వేడుకలలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వెంకట్రాంరెడ్డి అభిమానులు కొంతాన్ పల్లి గ్రామంలోని ప్రధాన వీదుల గుండా భారీ బర్త్ డే ర్యాలీ నిర్వహించారు. సివిఆర్ యువసేన ఆధ్వర్యంలో భారీ గజమాలతో సన్మానించి, బర్త్ డే కేకు కట్ చేసి శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భగవంతుడు అతనికి ఇచ్చిన దానిలో కొంత దేవాలయల నిర్మాణానికి విరాళాలు, గ్రామాలలో వృద్దులు సేద తీరడానికి సిమెంట్ బెంచీలు, క్రీడాకారులకు క్రీడా సామాగ్రితో పాటు ఆర్థిక సహాయం, పేదింటి పెండ్లిలకు పుస్తెమెట్టెలు అందించడం, బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందించడం వంటి ఎన్నో రకాల సేవాకార్యక్రమాలను చేపడుతూ శివ్వంపేట మండల ప్రజల మనసును గెలిచిన గొప్ప నాయకుడు వెంకట్రాంరెడ్డి అని ఆయన అన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవాకార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

జన్మదిన కానుకగా అంగన్వాడీలకు కుర్చీలు అందజేత

శివ్వంపేట పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి తన జన్మదిన కానుకగా తన స్వంత డబ్బులతో గుండపల్లి, కొంతాన్ పల్లి, దంతాన్ పల్లి గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో చదువుతున్న విద్యార్థులు కూర్చునేందుకు వీలుగా ఒక్కో అంగన్వాడీ కేంద్రానికి 25 కుర్చీల చొప్పున శనివారం అందజేశారు. యూత్ సభ్యులకు వాలీబాల్, క్రికెట్ కిట్లను కూడ వెంకట్రాంరెడ్డి తన జన్మదిన కానుకగా అందజేశారు.

రక్తదానం చేసిన సీవీఆర్ అభిమానులు

చింతల వెంకట్రాంరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన అభిమానులు, నాయకులు, కొంతాన్ పల్లి యూత్ సభ్యులు, సీవీఆర్ యువసేన సభ్యులు రక్తదాన కార్యక్రమం నిర్వహించి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులను ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అభినందించారు.

తల్లి దీవెనలు తీసుకున్న వెంకట్రాంరెడ్డి

శివంపేట పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన తల్లికి పాదాభివందనం చేసి దీవెనలు తీసుకున్నాడు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త,జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రగౌడ్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, వెల్దుర్తి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జడ్పీటీసీ రమేష్ గౌడ్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్లు గౌరి వెంకట్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షులు వంచ భూపాల్ రెడ్డి,ప్రధానకార్యదర్శి రాజశేఖర్ గౌడ్, ఉపసర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్, మాజీ అధ్యక్షులు పిట్ల సత్యనారాయణ, మొలుగు నాగేశ్వరరావు, మన్నే నర్సిములు, ఎంపీటీసీలు ఆకుల ఇందిరా శ్రీనివాస్, మర్రి సత్తిరెడ్డి, దశరథ, గోవింద్, లక్ష్మీ కుమార్, సర్పంచులు కన్నారం దుర్గేష్, తలారి శివులు, హరికిషన్ రావు, బాబురావు, అనూష అశోక్ గౌడ్, బాలమణి నరేందర్, బొడ్డు వెంకటేశ్వర్లు, బోల్లా భారతి బిక్షపతి, పార్వతి సత్యం, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుదీర్ రెడ్డి, సీఈఓలు కృష్ణారావు, మధు యాదవ్, యువత మండల అధ్యక్షులు పవన్ గుప్త, వాకిటి వీరారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ బుద్దుల బిక్షపతి, వెంకట్రాంరెడ్డి అభిమానులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

కలెక్టర్ రాజర్షా షా

నవతెలంగాణ-మెదక్ రూరల్ : జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం తెలిపారు. ప్రస్తుత విపత్కర పరిస్థితులలో అధికార యంత్రాంగం యావత్తు రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తూ, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పిస్తున్నామని అన్నారు. ధాన్యం సేకరణలో రైతులకు ఏ చిన్న ఇబ్బంది సైతం తలెత్తకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలిచ్చామని, కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా నిత్యం మానిటరింగ్ చేస్తూ సమస్యలను అధిగమిస్తున్నామన్నారు. అదేవిధంగా తరచూ మిల్లర్లతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ కేంద్రాల నుండి ధాన్యం వచ్చిన వెంటనే దించుకొని, ట్రక్ షీట్ అందజేయాలని, లారీలను వెయిటింగ్‌లో పెట్టవద్దని, హమాలీలను అధిక సంఖ్యలో పెట్టుకోవాలని, ధాన్యం భద్రపరచుటకు స్థలం ఏర్పాటు చేసుకోవాలని సూచించామన్నారు. ఎక్కడా గన్ని సంచుల కొరత రాకుండా ప్రతి రోజు మానిటరింగ్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కాగా 2021-22 యాసంగికి సంబంధించి ఎఫ్.సి.కి, పౌర సరఫరాల శాఖకు పెండింగ్ ఉన్న 69,253 మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్లింగ్ రైస్ ను రోజువారీ లక్ష్యం మేరకు ధాన్యం మరాడించి పది రోజులలోగా డెలివరీ చేయాలని, డిఫాల్ట్ అయిన వారిపై చర్యలు తీసుకుంటామని రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్లర్లను హెచ్చరించారు. ఇంతవరకు జిల్లాలో 358 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 3,371 మంది రైతుల నుంచి సుమారు రూ.30 కోట్ల విలువ గల 14,542 మెటిక టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.3 కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. త్వరితగతిన టాబ్ ఎంట్రీ పూర్తి చేసి మిగతా రైతుల ఖాతాలో కూడా డబ్బులు వేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించనుందని తెలిపారు.

చెరువులో పడి యువకుడి మృతి





నవతెలంగాణ- నిజాంపేట

మండల పరిధిలోని నార్లపూర్ గ్రామానికి చెందిన అంబాటి వెంకట్ లక్ష్మి, శ్రీనివాస్ గౌడ్‌ల పెద్ద కుమారుడు రాజు గౌడ్ (25) పుట్టుకతో అంగవైకల్యంతో ఉండగా శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంట్లో నుంచి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు. రాత్రి 9 గంటల నుంచి ఎలాంటి ఆచూకీ లభించలేదు. తెల్లవారుజామున గ్రామంలోని తుమ్మల కుంటలో ఉదయం 8 గంటల ప్రాంతంలో గ్రామస్తులు నీళ్లపై తేలిన శవాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాలతో శవాన్ని బయటకు తీయడం జరిగింది. కాలకృత్యాలకు వెళ్లిప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందినట్లు మృతుని తల్లి వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు.

కొనుగోలు కేంద్రంలోని ధాన్య విక్రయించాలి



ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రభుత్వం రైతుల పక్షాన ఉండి రైతులకు మద్దతు ధర చెల్లించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటుందని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్ అన్నారు శనివారం మండల పరిధిలో దామరంచ అక్కంపల్లి అక్కింపేట గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్ ఆయా గ్రామాల సర్పంచ్‌తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన అనంతరం వారం రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రతాపరెడ్డి ఐకెపి ఏపిఎం శంకరయ్య ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

కామాఖ్య దేవి దర్శనానికి వెళ్లిన ఎమ్మెల్యే దంపతులు



నవతెలంగాణ-నర్సాపూర్

అస్సాంలోని గుహటి కామాఖ్య దేవి ఆలయ దర్శనానికి నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి దంపతులు శనివారం బయలుదేరి వెళ్లారు. అస్సాంలోని గుహటీలో వెలసిన కామాఖ్య దేవి ఆలయం ఎంతో పవిత్రమైన దేవాలయంగా పేరు ఉన్నందున, ఆ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకునేందుకు, ఎమ్మెల్యే మదన్ రెడ్డి, సుజాతమ్మ దంపతులు వెళ్లారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంపీ

నవతెలంగాణ-చేగుంట : చేగుంట(ఉమ్మడి) మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామం పరిధి పులిగుట్ట తండాలో ఇటీవల ప్రమాద వైశత్తు పూరిగుడిసె దగ్ధమై కారంటోడు చందర్, రతన్‌లు ఆర్థికంగా నష్టపోయినారు. విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి బాధితుల కుటుంబాలను పరామర్శించి ఇద్దరి అన్నదమ్ములకు రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని నేరుగా అందజేశారు. అలాగే చెట్ల తిమ్మాయిపల్లి గ్రామంలో మైనార్టీ అధ్యక్షుడు సర్వర్ హుస్సేన్స్ కుమారుడు ఇర్ఫాన్ హుస్సేన్ యాక్సిడెంట్లో గాయపడ్డాడు ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ, 10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ కారం ట్టోడు మోహన్ రాథోడ్, సర్పంచ్ నెల్లూరు, మక్క రాజుపేట సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, ఎంపిటిసి హెూలియా నాయక్, వార్డు సభ్యులు పోచయ్య కమ్మరి రాజు, అంజా గౌడ్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సర్వీస్ సెంటర్ హెల్త్ కేర్

నవతెలంగాణ-మెదక్ రూరల్

భవన నిర్మాణం, ఇతర నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్య పరిరక్షణకై కామన్ సర్వీస్ సెంటర్ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సహాయ కార్మిక అధికారి యాదయ్య కోరారు. ఈ నెల 8న పెద్దశంకరంపేట జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో, 9న టేక్మాల్ మండలం ఎల్లంపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో, 10న చిన్న శంకరంపేట మండలాల గవ్వలపల్లి క్రాస్ రోడ్ వద్ద ఉన్న సెంట్ మైత్రి స్కూల్‌లో ఈ హెల్త్ కేర్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవాన నిర్మాణ రంగంలో పనిచేస్తూ కార్మిక శాఖలో గుర్తింపు కార్డు పొందిన కార్మికులు తమ గుర్తింపు కార్డుతో పాటు ఆధార్ కార్డు వెంట తీసుకెళ్లాలని తెలిపారు.

వెంకటాపూర్‌లో కార్డెన్ సర్చ్

నవతెలంగాణ-రేగోడు

మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో శనివారం ఉదయం అల్లాదుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. సరైన ధృవపత్రాలు లేని కారణంగా 65 బైకులు, మూడు ఆటోలు, ఒక కారును పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ సీఐ జార్జ్ ఆధ్వర్యంలో టేక్మాల్, అల్లాదుర్గం, శంకరంపేట, రేగోడు ఎస్సైలతోపాటు 32 మంది పోలీస్ సిబ్బందితో వెంకటాపూర్ గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలు తగ్గుముఖం పడతాయని ఎస్ఐఈ సత్యనారాయణ గ్రామస్తులకు సూచించారు. ఎస్ఐ సూచన మేరకు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు గ్రామస్తులు ముందుకు వచ్చారు.

నవతెలంగాణ 4
సిద్దిపేట
ఆదివారం 07 మే 2023



వికలాంగులకు బస్‌పాస్‌ల అందజేత

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని గొట్లమిట్ట గ్రామంలో అర్హులైన 35 మంది వికలాంగులకు ఆర్టీసీ బస్‌పాస్‌లను శనివారం హుస్నాబాద్ ఎస్టీఐ నర్సయ్య, సర్పంచ్ బొలుమల్ల చంద్రయ్యల చేతులమీదుగా అందజేశారు. అనంతరం ఆర్టీసీ ఎస్టీఐ నర్సయ్య మాట్లాడుతూ ప్రజలు ప్రయివేటు వాహనాలలో కాకుండా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసి ఆర్టీసీ అభివృద్ధికి సహకరించాలన్నారు. అలాగే వివాహాలకు బస్‌లను అద్దెకు, కార్గోలాంటి లాజిస్టిక్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రయ్య సుందరగిరి గ్రామం నుంచి గొట్లమిట్ట గ్రామం వరకు బస్‌సౌకర్యం కల్పించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో రీ లైబ్రరీ ప్రోగ్రాం

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల పాఠశాల ప్రజ్ఞాపూర్ పాఠశాలలో రూం టూ రీడ్ లైబ్రరీ ప్రోగ్రామ్‌లో బాగంగా ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో లైబ్రరీ కోఆర్డినేటర్ సునీత సమ్మర్ క్యాంప్‌ను ఉదయం 9:00 నుంచి మధ్యాహ్నం 12:00 వరకు ఏప్రిల్ 25 నుంచి మే 6వ తేది వరకు ఈ సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో పిల్లలకి రీడింగ్ హాబిట్‌ని డెవలప్ చేశారు. అక్షరాలు, పదాలు, వాక్యాలకు తేడాను తెలుసుకోవడం, పేరెంట్ క్యాలెండర్ ఆక్టివిటీస్, వర్క్ షీట్ ఆక్టివిటీస్ చేయడం, డ్రాయింగ్ వేయడం వంటివి నేర్పించారు. అంతే కాకుండా పిల్లలు స్వంతంగా రోల్ ప్లేస్ చేయడం జరిగింది. స్వంతంగా కథను రాయడం వంటివి చేశారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా, ఆడుతూ పాడుతూ, విద్యను ప్రాజెక్టు వర్క్‌లను చేయడం జరిగింది.

నేడు పశు వైద్య కళాశాలకు శ్రీకారం

- 30 ఎకరాల్లో.. రూ. 180 కోట్ల తో సిద్దిపేట కలెక్టరేట్ ప్రాంతంలో కళాశాల నిర్మాణం
- నేడు వెటర్నరీ కళాశాలకు శంకుస్థాపన చేయనున్న మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-సిద్దిపేట

30 ఎకరాలలో రూ 180 కోట్లతో పశు వైద్య కళాశాల సిద్దిపేట శివారులోనే కలెక్టరేట్ ప్రాంతంలో నిర్మాణం కానుంది. సిద్దిపేటలో నాలుగు పాలిటెక్నిక్ కళాశాలలు, ఒక వెటర్నరీ, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ ఉన్న ప్రాంతం. సిద్దిపేట సిగలో.. మరో విద్యా మణిహారం ... పశు వైద్య కళాశాల ఏర్పాటు కానుంది. గత పర్యటనలో భాగంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు గతంలో పశు వైద్య కళాశాల మంజూరు కాగా సిద్దిపేట కలెక్టరేట్ ప్రాంతం లో 30 ఎకరాల విస్తీర్ణంలో 180 కోట్లతో పశువైద్య కళాశాల సముదాయంను మంత్రులు హరీశ్ రావు , శ్రీనివాస్ యాదవ్‌లు ఆదివారం శంకుస్థాపన చేయనున్నారు.

ఏటా 80 సీట్లు.. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ప్రతిపాదనలు

రాష్ట్రంలో పశు సంపద పెరగడంతో గొప్ప విప్లవాత్మక మార్పు తెచ్చిన సీఎం



కేసీఆర్ మూగ జీవాలకు కూడా ఆ స్థాయిలో వైద్యం అందించే గొప్ప సంకల్పంతో పశు వైద్య విద్యకు ప్రోత్సాహన్ని ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మన రాష్ట్రం లో హైదరాబాద్, కోరుట్ల , వరంగల్ లో ఉన్న మూడు పశు వైద్య కళాశాలల ద్వారా సుమారు 240 మంది పశు వైద్యులు చదువు పూర్తి చేసుకొని సేవలందిస్తున్నారు. ప్రస్తుతం మన రాష్ట్రం లో ఉన్న పశు సంపదకు, పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ కళాశాలను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఏటా 80 సీట్లు నింపనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి సిద్ధం చేయనున్నారు. సీఎం కేసీఆర్ హామీ మంత్రి హరీష్ రావు చొరవతో సిద్దిపేటలో పశువైద్య కళాశాల ఏర్పాటు కానుంది. ఈ కళాశాలకు కావలసిన బోధన సిబ్బందిని నియమించారు. కళాశాల ఏర్పాటుకు అవసరమైన 30 ఎకరాల స్థలం కూడా మంజూరు చేయగా ఆదివారం కళాశాల భవనం , బాయ్స్ , గర్ల్స్ హాస్టల్ భవనాలకు మంత్రులు శంకుస్థాపన చేయనున్నారు.

మూడు రకాల వైద్యం




మనుషులకు వైద్యం అందించే, పంటకు వైద్యం అందించే ఇప్పుడు పశువులకు వైద్యం అందించే వైద్యులను తయారు చేసే వైద్య కళాశాలలు సిద్దిపేటలో ఉండటం ఎంతో సంతృప్తినిచ్చిందని మంత్రి హరీశ్ రావు అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పశు సంపద పెచండంలో విద్యా , వైద్యంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని సిద్దిపేటలో పశు వైద్య కళాశాల ఏర్పాటు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తామన్నారు.

బీటీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే రఘునందన్ రావు.

నవతెలంగాణ-తొగుట



గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాలకు దీటుగా దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. శనివారం మండలంలోని చందాపూర్ నుంచి కోల్గురు ఎక్స్ రోడ్ వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందాపూర్ పరిసర ప్రాంతాల ప్రజల చిరకాల కోరిక నెరవేరిందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. శరవేగంగా బీటీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాలకు దీటుగా దుబ్బాకకు నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలోనే పెండింగ్‌లో ఉన్న మరిన్ని రోడ్లను యుద్ధ ప్రాతిపకన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్దే తన ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు వరదరాజుల స్వామి రథోత్సవం

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని వరదరాజపూర్ గ్రామంలోని రెండో కంచిగా పిలువబడే అత్యంత ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం వరదరాజుల స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీశ్రీశ్రీ భూనీళా సమేత వరదరాజుల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం వరదరాజుల స్వామి దంపతులకు విశేష పూజలు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం సాయంత్రం హరికథ కాలక్షేపం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.


నేడు ఘనంగా దివ్య విమాన రథోత్సవం

నేడు భూనీళా సమేత వరదరాజస్వామి దివ్య విమాన రథోత్సవం వేద పండితుల మంత్రోత్సవాలతో వైభవంగా నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ మండల కో.ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహేర నరేష్ ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ తెలిపారు. రథోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఆలయ పూజారులు వర్ధాచారి, గోపాల చారి, పురుషోత్తం చారి, వరదరాజుల స్వామి దేవాలయ భక్తులు గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు హితమే సీఎం కేసీఆర్ లక్ష్యం

సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి

నవతెలంగాణ-తొగుట



రైతు హితమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని సొసైటీ చైర్మన్ కె.హరికృష్ణా రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కాన్గల్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర అందించడానికే గ్రామగ్రామాన కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అకాల వర్షాలతో రైతులకు తీరని నష్టం వాటిల్లిందని, నష్ట పోయిన వారికి ఎకరాకు రూ. 10 వేలు అందిస్తుందని హితవు పలికారు. వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్యలు మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అకాల వడగండ్ల వర్షంతో మండలంలోని పలు గ్రామాల రైతులకు తీరని నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తంచేశారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నష్ట పోయిన ప్రతి ఎకరాకు పరిహారం అందిస్తామన్నారు. సీఎం కేసీఆర్ కృషితో సాగునీళ్లు, కరెంటు సరఫరా అందడంతో పెద్ద ఎత్తున పంటలు సాగుచేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సర్పంచ్ ఎం ప్రేమల చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ మాధారం మల్లయ్య, డైరెక్టర్లు చింతమడక శ్రీధర్, ఎం భూపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముడికే కనకయ్య, నాయకులు బుచ్చిరెడ్డి, కంచర్ల వెంకట్ గౌడ్, దొమ్మట మల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

చేసిన పనులకు బిల్లులు ఇయ్యకుంటే రాజీనామా చేస్తాం

కొమురవెల్లి మండల సర్పంచ్‌లు

నవతెలంగాణ-కొమురవెల్లి



గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు గత పది నెలల నుంచి బిల్లులు చెల్లించడం లేదని వెంటనే పెండింగ్ బిల్లులు ఇవ్వకుంటే తమ సర్పంచ్ పదవులకు మూకుమ్మడి రాజీనామాలు చేస్తామంటూ సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండల సర్పంచులు శనివారం ఎంపీడీవో అనురాధకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో పది నెలల నుంచి చేసిన పనులకు బిల్లులు రాక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి పనులు పూర్తి చేశామని, చేసిన పనులకు ప్రభుత్వం బిల్లులు రాకుండా ఫ్రీజింగ్ చేసిందని తెలిపారు. వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేసి తమకు బిల్లులు చెల్లించాలని లేనిపక్షంలో మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అయినాపూర్ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, రసులాబాద్ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్, రామ్ సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, లెనిన్ నగర్ సర్పంచ్ సబితా భాస్కర్, గురువన్న పేట సర్పంచ్ వైనాల నిర్మల పరుశరాములు తదితరులు ఉన్నారు

నిరుద్యోగులను మోసం చేసిన బీజేపీ, బీఆర్ఎస్




నవతెలంగాణ-సిద్దిపేట

గత తొమ్మిదేళ్ల పాలనలో నిరుద్యోగులను బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు మోసం చేశాయని టీపీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం ఆరోపించారు. ఈ నెల 8న హైదరాబాదులో సరూర్ నగర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువ సంఘర్షణ సభకు సంబంధించిన పోస్టర్‌ను కాంగ్రెస్ నాయకులు సిద్దిపేటలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం చేపట్టిన నాటి నుంచి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఉద్యోగం కల్పిస్తామని మాట ఇచ్చి రెండు సార్లు మోసం చేశాయని అన్నారు. నిరుద్యోగుల విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ విధానాలు ఒకటే అని అన్నారు. 9 ఏళ్లలో ఒక్క ఉద్యోగా నియామక ప్రకటన ఇవ్వలేదని, ఎన్నికలు సమీపిస్తుండడంతో నిరుద్యోగులను మోసం చేసేందుకు పేరుకు మాత్రం ప్రకటిస్తున్నారని, నియామకం మాత్రం చేపట్టరని తెలిపారు. సీఎం కేసీఆర్ నిరుద్యోగులకు భృతి చెల్లిస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్క పైసా నిరుద్యోగులకు ఖర్చు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల పట్ల అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టేందుకే యువ సంఘర్షణ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ఏఐసిసి నాయకురాలు ప్రియాంక గాంధీ హాజరుకానున్నారని యువకులు , నిరుద్యోగులు అన్ని వర్గాల ప్రజలు , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి ,పట్టణ అధ్యక్షులు ఆత్తు ఇమామ్, మండలాధ్యక్షులు తప్పెట శంకర్ , మిట్టపల్లి గణేష్ , రాములు, బిక్షపతి, అజ్జు యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు గయాజుద్దీన్ , బైరి సాయి , కిరణ్, మున్నా పాల్గొన్నారు.


రైతుకు భరోసా ఇచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే

ఎఫ్‌డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-జగదేవపూర్







జగదేవపూర్ మండలం పరిదిలోని ధర్మారం, పీర్లపల్లి, జగదేవపూర్, ధవలాపూర్, మాందాపూర్, వట్టిపల్లి, చాట్లపల్లి, తిగుల్ నర్సాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఎఫ్‌డీసీ చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి పారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ రైతులు పండించిన పంట కొనుగోళ్ల విషయంలో రైతులకు సహకరించక పోయినా సీఎం కేసీఆర్ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో రైతులకు పెట్టుబడి సహాయం లేక రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రాక యూరియా లేక డీఏపీ లేక అనేక ఇబ్బందులతో రైతులు ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతు ఆత్మహత్యలకు తావు లేదన్నారు. యాసంగిలో పండిన ప్రతి గింజను ప్రభుత్వం కొంటుందన్నారు. రైతులు అకాల వడగండ్ల వర్షాలు పడి పంట నష్టం జరిగితే రైతులు ఆవేదనకు గురి కావద్దన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి పంట నష్టం చెల్లిస్తుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమన్నారు. దళారీ వ్యవస్థకు తావు లేకుండా దళారీ వ్యవస్థకు రైతులు మోసపోకుండా నేరుగా ప్రభుత్వం ధాన్యాన్ని కొంటుందన్నారు. ప్రత్యేక గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతులకు అండగా ఉంటుందన్నారు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా రైతు కొనుగోలు కేంద్రాలు లేవన్నారు. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశం, పిఏసిఎస్ చైర్మెన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్ గుప్తా, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, సర్పంచులు రాజీతారమేష్, వంటేరు శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, ఎంపిటిసి ఫోరమ్ మండల అధ్యక్షుడు కావ్య దర్గయ్య, ఎంపీటీసీ కొత్త కవితా శ్రీనివాస్ రెడ్డి,మండల కో ఆప్షన్ ఇక్బాల్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు, ఆత్మకమిటి డైరెక్టర్ ఐలయ్య, ఏఎంసి డైరెక్టర్ యాదగిరి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు స్వామి, ఆయా గ్రామాల ఉపసర్పంచ్‌లు వార్డ్ సభ్యులు నాయకులు అధికారులు తదితరులున్నారు.

నవ తెలంగాణ-దౌల్తాబాద్ : మండల పరిధిలోని దొమ్మాట గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు ఇప్ప లక్ష్మి ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతకు గిట్టు బాటు ధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్నదాతలు దళారులను ఆశ్ర మించి మోసానికి గురి కాకూడదని విజ్ఞప్తి చేశారు. రైతులు సురక్షితంగా ఉంటేనే రాష్ట్రం ,దేశం బాగుంటుందన్నారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. దానిని మనందరం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు కొమర పూజిత వెంకటరెడ్డి, దొమ్మాట, మండల కోఆప్షన్ సభ్యులు, తాజా మాజీ సర్పంచ్ గన్నమనేని మోహన్ రావు, దొమ్మాట సర్పంచ్ సింహాచలం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, సెర్ప్ మండల అధికారి కిషన్, దొమ్మాట ఐకెపి అధికారి జంగం రాజేశ్వరరావు, వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారి సంతోష్ కుమార్, క్షేత్రస్థాయి అధికారులు ఉపేంద్ర, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వంగపల్లి సర్పంచ్ గంగి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటుందని ఆమె తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిఏ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-కొమురవెల్లి

మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి కోరారు మండల కేంద్రంలో కొనసాగుతున్న వారోత్సవాల సందర్భంగా శనివారం కార్మిక శక్తి సూచిక విగ్రహానికి అయినా పూర్ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, సీపీఎం పార్టీ నాయకులు కార్మికులతో కలిసి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అనేక పోరాటాల అనంతరం కార్మిక శక్తి ఏకమైతేనే ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. యాజమాన్యాలు కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడితే కార్మిక పోరాట ఫలితమే మేడే అన్నారు. నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ కంపెనీలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూల నిర్ణయాలను తీసుకొని కార్మిక చట్టాలను తొలగిస్తూ హక్కులను కాలరాస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలంటే కార్మికులంతా చైతన్యం కావాలని, ప్రభుత్వాల ఎత్తుగడలను తిప్పికొట్టాలని కోరారు. మేడే వారోత్సవాలు కార్మికుల వెట్టిచాకిరి విముక్తికి దోహదపడతాయని, ఈ ఉత్సవాలను జయప్రదం చేయడానికి కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బక్కెల్లి బాలకిషన్, ఉల్లంపల్లి సాయిలు, కర్రోల ఎల్లయ్య, ఆరుట్ల రవీందర్, నరసింహులు, తాడూరి పరమేశ్వర్, నర్సింగరావు, ఆరుట్ల దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలో ప్రారంభించి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కాంటా వేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడి వారి బాధలు తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ సొసైటీ ఐకెపి ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితం దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు తప్ప ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని ఎక్కడ కాంటా వేయడం లేదని ఆయన ఆరోపించారు. ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి 20 నుంచి 30 రోజులు అవుతున్నా కొన్ని గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఇప్పటివరకు ప్రారంభించలేదన్నారు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం వర్షాలు పడుతుండడంతో దాన్యం మొత్తం పూర్తిగా తడిసి మొలకెత్తుతున్నాయని ఆయన అన్నారు మొలకెత్తిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన కోరారు రైతులకు రోజు ధాన్యాన్ని నేర్పి కుప్పలు చేసేందుకు అనేక కూళ్ల అవుతున్నాయని వెంటనే రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ధాన్యాన్ని వెంటనే కాంటా చేయాలని ఆయన కోరారు లేనిపక్షంలో రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు అల్ల రమేష్ జక్కుల ఎల్లయ్య, నాయకులు ఇరుమల్ల రమేష్, కృష్ణయ్య, సత్తయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేలు చెల్లించాలి

నవతెలంగాణ-సిద్దిపేట




వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేలు చెల్లించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం ఉపాధ్యాయ భవన్‌లో ఉదయం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వడగండ్ల వాన వల్ల పాడైపోయిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఐదేళ్లకోసారి వేయాల్సిన వేతన సవరణ సంఘాన్ని వెంటనే ప్రకటించాలని, మూడు విడుతలుగా రావాల్సిన కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు చేపట్టి వెంటనే ఉత్తర్వులివ్వాలన్నారు. కేజీబీవీలో పనిచేసే 8 ఏళ్లు నిండిన ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలన్నారు. పదవ తరగతి వార్షికపరీక్షలలో పనిచేసిన ఉపాధ్యాయులకు, 10వ తరగతి మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయులకు వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. 317 బాధితుల ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు బదిలీలలో వివక్షకు గురవుతున్న నాన్ స్పౌస్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో తెలుగు, హిందీ ,పిడి పోస్టులు మంజూరు చేస్తూ ప్రమోషన్లను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడి వెంటనే సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు . ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న మెడికల్, జిపిఎఫ్, పార్ట్ ఫైనల్ లోన్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ సెక్రెటరీలు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలకు వాచ్‌మెన్‌తో పాటు ఓఎస్ పోస్టులను మంజూరు చేసి నియామకం చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నమల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. మల్లికార్జున్ ,రాష్ట్ర కౌన్సిలర్లు జానకిరాములు, ఆర్. పద్మయ్య విష్ణువర్ధన్, జిల్లా కమిటీ నాయకులు తిరుపతి, నరసింహారెడ్డి, శివాజీ, మల్లేశం, సత్య కృష్ణ నాయకులు జి. సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఆధ్వర్యంలో అభివృద్ధికి పెద్ద పీట

మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

నవతెలంగాణ-తొగుట



మండల అభివృద్ధికి మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. శనివారం చందాపూర్ గ్రామంలో జరుగుతున్న ఆర్ అండ్ బీ రోడ్డు పనులను సొసైటీ చైర్మన్ కే. హరికృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, సర్పంచ్ బొడ్డు నరసింహులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చందాపూర్ రోడ్డు ద్వారా భారీ వాహనాలు వెళ్లడంతో రోడ్డు కృంగిపోయిందని పేర్కొన్నారు. అదే సమయంలో ఈ విషయాన్ని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి రూ.3.4 కోట్లు నిధులు రోడ్డు నిర్మాణం కోసం మంజూరు చేశారని తెలిపారు. కొద్ది రోజులుగా రోడ్డు పనులు జరగడంతో గ్రామస్తుల కు, వాహనదారులకు రోడ్డు బాధలు తీరాయని అన్నారు. తొగుట మండల అభివృద్ధి కోసం ఎంపీ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నారని పేర్కొ న్నారు. మెట్టు నుంచి వెంకట్రావు పేట రోడ్డు కోసం రూ.4 కోట్లతో, మెట్టు నుంచి అల్వాల రోడ్డు కోసం రూ.18.30 కోట్లతో త్వరలో పూర్తి కానుందని పేర్కొన్నారు. తొగుట మండలంలోని అన్ని బీటీ రోడ్ల రిన్యూవల్ కోసం రూ.10 కోట్లు కేటాయించారని చెప్పారు. గెలుపోటములతో సంబంధం లేకుండా అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టడం ఖాయమన్నారు.

జూటా మాటలు నమ్మొద్దు

ఉప ఎన్నికల్లో మాయమాటలు చెప్పి ఎమ్మెల్యేగా గెలిచిన రఘునందన్ రావు దుబ్బాక నియోజక వర్గం అభివృద్ధికి చేసిందేమీ లేదని సొసైటీ చైర్మ న్ కె హరి కృష్ణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్యలు అన్నారు. ఒకవైపు దుబ్బాక అభివృద్ధి కోసం తాను ప్రతిపాదనలు పంపితే మంజూరు చేయడం లేదని ప్రభుత్వంకు వ్యతిరేకంగా కలెక్టర్ కార్యాలయంలో ఆందోళనలు చేసిన ఎమ్మెల్యే, నేడు ప్రతి అభివృద్ధి పని తానే చేశానని చెప్పుకోవడం సరికాదన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనుల్లో ఎమ్మెల్యేకు పైసా భాగస్వామ్యం లేదన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి అండదండలతో అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగిస్తామన్నారు. గ్రామ సర్పంచ్ బొడ్డు నర్సింలు మాట్లాడుతూ ఎంపీ చొరవతోనే రోడ్డు పనులు జరుగుతున్నాయని, నిధులు మంజూరు చేసిన ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్య క్షుడు సిరినేని గోవర్దన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ నర్సెట్టి మల్లేశం, నాయకులు సుభాష్ గౌడ్, బైరా రెడ్డి, బొడ్డు భూమయ్య, జనగామ రమేష్ గౌడ్, కిషన్, బాలు, ఇంద్రయ్య, స్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


సామాజిక తెలంగాణ కోసం మరో ఉద్యమం

నవతెలంగాణ-గజ్వేల్



సామాజిక తెలంగాణా సాధన కోసం మరో ఉద్యమం చేపట్టాలని సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ రాష్ర నాయకులు బోంగు ప్రసాద్ గౌడ్, అంసోల్ లక్ష్మణ్, పి.శంకర్‌లు కోరారు. శనివారం గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదిన ఉమ్మడి మెదక్ జిల్లా సదస్సు సిద్దిపేటలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. అమరుల త్యాగాల ఫలితంగా ఎర్పడ్డ బౌగోళిక తెలంగాణలో సామాజిక న్యాయం అందని ద్రాక్షగా మారిందన్నారు. సామాజిక తెలంగాణా సాధన కోసం పొలిటికల్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఎన్నికలలో పోటి చేసి దళిత బహుజనుల సత్తా చాటుతామన్నారు. సిద్దిపేట జిల్లా సదస్సుకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధు భూంపల్లి, దాసరి ఏగొండ స్వామి, తుమ్మ శ్రీను, మంగిలిపల్లి శంకర్, బ్యాగరి వేణు, ఎల్లయ్య, సుల్తానా, రాకేష్ నాయక్, నిరుడి ప్రసాద్, మన్నె కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శుల సమస్యలకు పరిష్కారానికి చాడ వెంకటరెడ్డికి వినతి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర బృందం శనివారం హుస్నాబాద్‌లో చాడ వెంకట రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 వేల మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలంటూ గత 9 రోజులుగా సమ్మె చేస్తున్నామని తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారించాలని కోరారు. ఈ సందర్భంగా చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అద్భుతంగా పని చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్యదర్శులను ఇంకా రెగ్యులర్ చేయక పోవడం బాధకారం, తప్పకుండా వచ్చే వారంలో సీఎం కేసీఆర్‌కు లేఖ రాయడంతో పాటు ప్రత్యేకంగా కలిసి జె.పి.ఎస్‌ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

స్వాములకు భిక్ష

నవతెలంగాణ-సిద్దిపేట : కెఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు ఆంజనేయ స్వామి మాలదారులకు భిక్ష పెట్టించారు. వైశ్య భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన స్వామివారికి అభిషేకము, అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన నిర్వహించి, స్వాములతో కలిసి సహంపక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ది అశోక్ స్వామి, రమేష్ స్వామి, నరేష్, కొండ రాజ్ కుమార్ ,సుందర్ గౌడ్, మహాకాళి రవి ,వేణు ,చిన్న భాస్కర్ ,వెంకట్, గిరి ,మహేందర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వీవోఏల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

నవతెలంగాణ-కొండపాక

ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొండపాక మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం ముందు శనివారం రోజున వీవోఏలు సమ్మె చేపట్టారు. వవీవోఏల సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు తలపాక కిష్టయ్య మాట్లాడుతూ.. ఐకెపిలో విధులు నిర్వహిస్తున్న వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నేటితో 19 రోజులకు చేరుకుందన్నారు. సమ్మె చేస్తున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని ఇప్పటికైౖ ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఐకెపిలో (సి ఏ) వివోఏలుగా గ్రామస్థాయిలో మహిళా సంఘాలకు అనేక సేవలు అందిస్తున్నారన్నారు. అయినప్పటికీ తమ వివోఏల సేవలను ప్రభుత్వం గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు. వేతనాన్ని వ్యక్తిగత ఖాతాలోనే జమ చేయాలని డిమాండ్ చేశారు. సెర్ప్ నుంచి వివోఏలకు గుర్తింపు కార్డులను జారీ చేయాలని,వివోఏలకు సాధారణ, ప్రమాద బీమా వర్తింపచేయాలని, ఆరోగ్య భీమాను కల్పించి హెల్త్ కార్డులను జారీ చేయాలన్నారు. వీవోఏలను సీసీలుగా పదోన్నతులు కల్పించాలని,ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మండల వివోఏల సంఘం మండల నాయకులు శంకర్, మహాలక్ష్మినాగలక్ష్మి కే.పద్మసిహెచ్.లక్ష్మి, వి.రాములు, సందీప్, కిష్టయ్య, భాగ్యరాణి, రేణుక, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



అక్రమంగా పేలుళ్లు జరుగుతున్నా పట్టించుకోని పోలీసులు

నవతెలంగాణ-కొమురవెల్లి

దాసర గుట్టపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా పేలుళ్లు జరిపినా స్థానిక పోలీసులు పట్టించుకోవడంలేదని బీజేపీ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శనివారం పేలుళ్ల దాటికి పక్కనే ఉన్న చికెన్ సెంటర్ పైన రాళ్లు పడి నష్టం జరిగిందన్నారు. పేలుళ్లు జరిపిన సమయంలో చికెన్ సెంటర్ మూసి ఉండడంతో ప్రాణ నష్టం తప్పిందన్నారు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా.. పోలీసులు పట్టించుకోవడంలేదన్నారు. నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్‌కు 50 మీటర్ల దూరంలో పేలుళ్లు జరుపుతున్నా పోలీసులు పట్టించుకోకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా పేలుళ్లు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సనాది కరుణాకర్, చికెన్ సెంటర్ యజమాని తదితరులు ఉన్నారు



కార్యాలయం ఓపెన్.. అధికారులు ఆబ్సెంట్

నవతెలంగాణ-చేర్యాల

మండల కేంద్రంలో ఉన్న మండల విద్యాధికారి కార్యాలయం గత వారం రోజులుగా తీసి ఉంటున్నప్పటికీ.. అందులో ఎవరు ఉండడం లేదని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి అన్నారు. శనివారం మరోసారి వెళ్ళిచూస్తే అదే పరిస్థితి నెలకొందని, విద్యారంగ సమస్యలపై వినతి పత్రం అధికారులకు అందించాలని వారం రోజులుగా ఎంఈఓ కార్యాలయం చుట్టూ తిరిగినా కార్యాలయంలో కనీసం అటెండర్ కాదు కదా ఎవరూ ఉండడం లేదని, వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి చర్య తీసుకోవాలని లేనియెడల జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శివ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు రాకపోతే.. మూకుమ్మడి రాజీనామాలు



నవతెలంగాణ-రాయపోల్

గ్రామ అభివృద్ధిలో భాగంగా అభివృద్ధి సంక్షేమ పనులు చేపడుతున్నా.. వాటికి సంబంధించిన బిల్లులు వెంటనే రాకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని.. పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే సర్పంచులం అందరం మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని రాయపోల్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి అన్నారు. శనివా రం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మున్నయ్యకు తీర్మాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రారంభం చేసిన వాటిని గ్రామాలలో అమలు చేసి గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని లక్షల రూపాయలు అప్పులు చేసి మరీ గ్రామ అభివృద్ధి చేపడుతున్నామన్నారు. అప్పులు కట్టలేక వడ్డీలు మీద పడుతున్నాయని సర్పంచులు ఆత్మ చేసుకుని చనిపోవడం కూడా జరుగుతుందన్నారు. కొంతమంది సర్పంచులు చేసేదిలేక అజ్ఞాతంలోకి వెళ్లిపోయారన్నారు. తాము ఏ పార్టీ గుర్తుల మీద సర్పంచ్ గా గెలుపొందలేదని, ప్రజల్లో ఉన్న సానుభూతితో గెలుపొందడం జరిగిందన్నారు. సర్పంచ్ పదవి చేపట్టిన మొదటి సంవత్సరం 8 నెలల వరకు చెక్ పవర్ ఇవ్వలేదన్నారు. తర్వాత రెండేండ్లు కరోనా రావడంతో అనేక ఇబ్బందులు పడ్డామన్నారు. ప్రజల కోసం కరోనాకాలంలో సేవ చేయడం జరిగిందన్నారు. అలా మూడు సంవత్సరాలు గడిచిపోయి. గ్రామంలో పనిచేయడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నావన్నారు. ప్రభుత్వం సర్పంచ్లను చిన్నచూపు చూస్తూ పట్టించు కోవడంలేదని సర్పంచ్ల బాధలను అర్థం చేసుకోవడం లేదన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించకపోతే రాజీనా మాలు చేస్తామని రాబోయే ఎన్నికలలో తమ సత్తా చూపి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు చంద్రశేఖర్, స్వామి, సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని మిరుదొడ్డి ఎంపీపీ గజ్జల సాయిలు, డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య అన్నారు. సిద్దిపేట జిల్లా మిరదొడ్డి మండలం చెప్యాల, మల్లుపల్లి, కాసులబాద్, మిరుదొడ్డి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. రైతులను మోసం చేసే రైస్ మిల్లర్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం అక్బర్ పేట - భూంపల్లి మండలంలోని కూడ వెల్లి ,భూంపల్లి ,బేగంపేట గ్రామాల్లో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారం



భించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు లక్ష్మీ యాదగిరి, భారతీ భూపతి గౌడ్, తుమ్మల బాలరాజు ,అనసూయ ప్రతాప్, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు ఏం సి వైస్ చైర్మన, రాజలింగారెడ్డి, ఏపీఎం కృష్ణారెడ్డి, నాయకులు లింగం, అంజిరెడ్డి,బాబు, సిద్ధల సత్తయ్య, రవీందర్‌రెడ్డి, తదితరులున్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేసీఆర్



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణలోని కేసీఆర్ ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా తయారైందని, ప్రభుత్వం నిరుద్యోగులతో జీవితాలతో చెలగాటమాడుతున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. శనివారం సిద్దిపేటలోని పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నుండి ఇప్పటివరకు ఏ ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ సరిగ్గా వేయలేదని విమర్శించారు. తెలంగాణ వచ్చినంక ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని చెప్పిన కేసీఆర్.. ఇప్పుడు సీఎం కుర్చీలో ఉండి ఊరుకో ఉద్యోగం కూడా ఇవ్వడం లేదని అన్నారు. తెలంగాణలో పోలీసు ఉద్యోగాలు తప్ప ఇంతవరకు మరే ఉద్యోగాలు భర్తీ చేయలేదని అన్నారు. మంత్రి కేటీఆర్‌కు బండి సంజయ్‌ని విమర్శించే అర్హత లేదన్నారు. బండి సంజయ్ నిజాయితీ గల నాయకుడన్నారు. మంత్రి హరీశ్‌రావు ఒక రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న గవర్నర్ ను చులకన చేసి మాట్లాడడం ఆయన కుసంస్కారానికి నిదర్శనమన్నారు. సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు పై గవర్నర్ పోటీ చేయాల్సిన అవసరం లేదని బీజేపీ కార్యకర్త చాలని అన్నారు. సిద్దిపేటలో ఈసారి హరీశ్ రావు కాకుండా కేసీఆర్ నిలబడే అవకాశం ఇస్తాడో లేడో ముందు అది తేల్చుకోవాలని సూచించారు. బీజేపీ నాయకులపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నిరుద్యోగులు నిరాశ చెందవద్దని రాబోయేది బిజెపి ప్రభుత్వం అని ప్రభుత్వం ఏర్పడగానే పెద్ద మొత్తంలో ఉద్యోగ ఖాళీలు పూర్తి చేస్తామన్నారు. ఈనెల 11న సంగారెడ్డిలో జరిగే నిరుద్యోగ మార్చ్ లో పార్టీ కార్యకర్తలతో పాటు నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాస్, ఉపేందర్ రావ్, గుండ్ల జనార్ధన్, యాదమల్లు, మార్కండేయులు, గాడిపల్లి అరుణారెడ్డి, బొమ్మగోని పద్మ, చెంది సత్యనారాయణ, పుల్లూరు రాజు, భోగి శ్రీనివాస్, లక్కరసు కృష్ణ, శ్రీనివాస్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-రాయపోల్

ఉపాధి హామీ చట్టంలో కూలీలు పని చేసి ఏడాది కాలం గడిచినా.. వేతనాలు చెల్లించడం లేదని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. శనివారం కూలీలతో కలిసి రాయపోల్ ఎంపీడీఓ మున్నయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల మల్లయ్య, చిన్నోళ్ల నరసయ్య, రాజరాం పోచయ్య, ఇంకా గ్రామంలో చాలా మంది కూలీలు పనులు చేసి ఏండ్లు గడుస్తున్న వేతనాలు చెల్లించడం లేదని ఆరోపించారు. ఆ కూలీలను తీసుకొని ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించి వేతనాలు రాకపోవడానికి కారణాలను తెలుసుకోవడం



జరిగిందన్నారు. ఇలాంటి పెండింగ్ వేతనాలు ఉన్న కూలీలు ఉంటే సమస్య పరిష్కరించాలని ఎంపీడీవోకు కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, కూలీలు మల్లయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని దొంగిలించడం సరికాదు

నవతెలంగాణ-మిరుదొడ్డి

గత ఆరు నెలల క్రితం గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు అపహరించడం జరిగిందని దళిత సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవిబాబు, దళిత సంఘాల నాయకులు సూకురి ప్రవీణ్ లు అన్నారు. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని రాత్రికి రాత్రి దుండగులు విగ్రహాన్ని తొలగించడం హేయమైన చర్య అన్నారు. కావాలని చెప్పే గ్రామానికి చెందిన కొందరు విగ్రహాన్ని అపహరించడం జరిగిం దని ఆరోపించారు. మహనీయుడిని అవమానపరిచే విధంగా వ్యవహరించిన వారిని, పోలీసులు తక్షణమే పట్టుకోవడంతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడంతో రామాయంపేట-సిద్దిపేట హైవే రోడ్డుపై దళిత సంఘాల నాయకులు రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలు సుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరు కొని విచారణ చేపట్టడంతో పాటు ధర్నా చేస్తున్న వారినిఅరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.



గొల్ల కురుమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-చిన్నకోడూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు యాదవ సంఘం మండల అధ్యక్షులు కన్నబోయిన రాజు యాదవ్ తెలిపారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలోని యాదవ సంఘంలో యాదవ సంఘ ం నాయకులతో కలసి యాదవ సంఘం మండల అధ్యక్షులు కన్నబోయిన రాజు యాదవ్ మాట్లాడారు. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం కొద్ది రోజుల్లోనే ప్రభుత్వం ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. గొల్ల కురుమల ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఆంధ్ర పరిపాలనలో గొల్ల కురుమలకు అన్యాయం జరిగిందని మండిపడ్డారు. రెండవ విడత లబ్ధిదారులు కుల ధ్రువీకరణ పత్రాలు, సంబంధిత దరఖాస్తు పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చిన తర్వాత నెమ్మదిగా అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. రెండవ పంపిణీ కార్యక్రమం చేపట్టిన ప్రభుత్వానికి, హరీష్ రావుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగ సంపత్ యాదవ్, ఎంపీటీసీ నునుగొప్పుల బాలయ్య యాదవ్, బండి శ్రీనివాస్ యాదవ్, బంక పోచయ్య యాదవ్, నాగరాజు, శ్రీను, మొండయ్య, పర్శరాములు, రాజు, కనకయ్య, మల్లయ్యరాజు, మల్లేశం, బాలకిషన్, నరేష్,రంగయ్య తిరుపతి, కుల పెద్ద లు, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మహనీయుల విగ్రహావిష్కరణ కొరకు చలో గుండ్ల పోచంపల్లి



మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామల అశోక్ కుమార్

నవతెలంగాణ-వెల్దుర్తి

మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కొరకు అన్నగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ పిలుపుమేరకు ఆదివారం గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్ సీనియర్ టిఆర్ఎస్ నాయకుడు మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ ఆహ్వాన కమిటీ అధ్యక్షులు బేరి ఈశ్వర్ ఆధ్వర్యంలో జరుగుతుందని మాల మానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామల అశోక్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు తెలంగాణ రాష్ట్రంలోని రెండవ అతిపెద్ద భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 26 ఫీట్ల ఎత్తుకల విగ్రహం 12 మంది మహనీయుల విగ్రహాలు మహాత్మ జ్యోతిబాపూలే కొమురం భీమ్ బాబు జగ్జీవన్ రామ్ చాకలి ఐలమ్మ తెలంగాణ తల్లి ఎన్టీఆర్ ప్రొఫెసర్ జయశంకర్ స్వామి వివేకానంద ఝాన్సీ లక్ష్మీబాయి పీవీ నరసింహారావు సి.నారాయణరెడ్డి కొండా వెంకటరామిరెడ్డి వంటి మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ ఆదివారం కున్నపోచంపల్లి మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా రాజకీయ పార్టీల నాయకుల దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఆటపాటల ప్రవక్త ప్రజాయుద్ధనౌక గద్దర్ సాంస్కృతిక కళా ప్రదర్శన వందలాది కళాకారుల మధ్య ఆవిష్కరణ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో గద్దర్ సిఎల్ యాదగిరి పాల్గొంటారని తెలిపారు.

బాల కొమురయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి



నవతెలంగాణ-నంగునూరు

అప్పుల భాదతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న కొండంరాజుపల్లి గ్రామానికి చెందిన బాల కొమురయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం నంగునూరు మండలం కొండం రాజ్ పల్లి గ్రామంలోని మృతుని కుటుంబాన్ని వారి నివాసంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తనవంతుగా ఆ కుటుంబానికి రూ.5 వేలు, 50 కిలోల బియ్యం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కూతురు పెళ్లికి చేసిన అప్పులకు తోడు కౌలుకు తీసుకున్న పొలంకు చేసిన అప్పులు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. ఆదాయ మార్గం లేక ధైర్యం చెడి అతనికి అప్పులిచ్చిన వాళ్ళు ఒత్తిడి పెంచడంతో తీవ్ర మనస్థాపనికి లోనైనా బాల కొమురయ్య బలవంతంగా ప్రాణాన్ని వదులుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. నిరుపేద మృతుని కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడి అన్నివిధాలా ఆడుకోవాలని కోరారు. అలాగే క్యాన్సర్ వ్యాధితో బాధపడి మృతి చెందిన ఖాతా గ్రామ నివాసి మంకి జయవ్వ కుటుంబాన్ని పరామర్శించి వారికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. నాయకులు బాగు శ్రీకాంత్ యాదవ్, అనరాజు నాగరాజు, దాసరి కిషన్, రాగుల కృష్ణ,జంగిటి శ్రీనివాస్,గోనేపల్లి శివ గౌడ్,పుల్లూరు సురేష్,హరిబాబు,శ్రీకాంత్, దేవేందర్, రాంబాబు, రాజు,నవీన్, బండారి రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

హలో బహుజన చలో హైదరాబాద్



బీఎస్పీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు ఓం ప్రకాష్

నవతెలంగాణ-జగదేవపూర్

బీఎస్పీ బహిరంగ సభను వేలాదిగా తరలివచ్చి సరూర్ నగర్‌లో సభను విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా బిఎస్పీ ఉపాధ్యక్షుడు కటికెల ఓం ప్రకాశ్ శనివారం అన్నారు. జగదేపూర్ మండల కేంద్రంలో శనివారం బీఎస్పీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కటికల ఓం ప్రకాశ్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా బీఎస్పీ కార్యకర్తలు, నిరుద్యోగులు, మేధావులు హైదరాబాద్ నిర్వహిస్తున్న బిఎస్పీ బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు. ముఖ్యాతిధిగా మాయావతి విచ్చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి లేకుండా పోయిందని హైదరాబాదులో జరగనున్న బీఎస్పీ సమావేశంలో తెలంగాణ నిరుద్యోగులకు భరోసా కలగాలని తెలిపారు. సామాన్య ప్రజలకు ఉండడానికి ఇల్లు లేని దుస్థితి తెలంగాణ రాష్ట్రం నెలకొందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్కొక్కటిగా చూసుకుంటూ పోతే అనేక సమస్యలు ప్రజలను, నిరుద్యోగులను పట్టి వెంటాడుతున్నాయని తెలిపారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి బిఎస్పీ ద్వారా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాత్రమే సమాధానం చెప్తారన్నారు. రానున్న రోజుల్లో బిఎస్పీ అధికారంలోకి రావడం తప్పదన్నారు. బహుజనుల విద్యావంతులు నేటికైనా ఆలోచించి భవిషత్‌పై ఆలోచన చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీకి బిఎస్పి మాత్రమే ప్రత్యామ్నాయం అన్నారు.

కేసీఆర్ చొరవతోనే పల్లె సీమల్లో పండుగ వాతావరణం

కాన్గల్‌లో పెద్దమ్మ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలో పల్లె సీమలు అభివృద్ధి చెందుతున్నాయని, అవి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని మెదక్ ఎంపీ, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కాన్గల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ దేవాలయ వార్షికోత్సవంలో ఎంపీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎంపీని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామీణ కులవృత్తులకు ప్రాధాన్యత కల్పించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వాల హయాంలో పల్లెలు కన్నీరు పెడితే, సీఎం కేసీఆర్ పాలనలో పచ్చగా కళకళలాడుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. మిషన్ కాకతీయతో చెరువులు, కుంటలకు మహర్దశ వచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. ఎక్కడ చూసినా పచ్చని పంటలు, మండుటెండల్లో చెరువులు, కుంటలు జలకళ సంతరించు కున్నాయన్నారు. నాడు ఉపాధి లేక పట్టణాలకు వలసపోయిన మత్స్యకారులు, రైతులు నేడు స్వగ్రామంలో గౌర వంగా బతుకుతున్నారని తెలిపారు. మత్స్య సం పద పెంపొందించి ముదిరాజు, గంగపుత్రు లకు చేతినిండా పనితోపాటు ఉచితంగా వాహనాలు అందించిన ఘనత బీఆర్ఎస్ సర్కారుకే దక్కు తుందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా పంచా యతీరాజ్ చట్టం తీసుకురావడంతోపాటు, ప్రత్యేక నిధులు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్‌కే సాధ్యమైందన్నారు. ముదిరాజ్ లు తెలంగాణ ఉద్యమంలో ముందున్నారని గుర్తుచేశారు.ముది రాజ్ ల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు.

కాముని రాజు కుటుంబానికి పరామర్శ

గ్రామానికి చెందిన కాముని రాజు ను ఎంపీ పరామర్శించారు. రాజు కుమార్తె సాయి కృప (20) ఇటీవల అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సాయి కృప ఆరోగ్యం మెరుగుపడటం కోసం ప్రభుత్వ పరంగా సహాయం అందించినా ఫలితం లేకపోయిందని పేర్కొన్నారు. రాజు కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమల కొమురయ్య,సొసైటీ ఛైర్మన్ కె హరికృష్ణా రెడ్డి, సర్పంచ్లు ఎం ప్రేమల చంద్రారెడ్డి,బొడ్డు నర్సింలు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, ఎంపీటీసీ వేల్పుల స్వామి, కోఅప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, నాయకులు చిలువేరి మల్లారెడ్డి,బక్క కనకయ్య,హన్మంతరెడ్డి, శ్రీధర్, బండి మల్లయ్య బైరయ్య రాజు, నాయిని స్వామి, భూపాల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-తొగుట

పెద్దమ్మ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం మండలంలోని కాన్గల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం సందర్భంగా గత 3 రోజుల నుంచి వివిధ రకాల పూజలు కొనసాగుతున్నాయి. వార్షికోత్సవం ముగింపు ఉత్సవాల సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు. ముదిరాజ్ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాన్గల్ సర్పంచ్ మాధవ రెడ్డి గారి ప్రేమల చంద్రా రెడ్డి, మాజీ ఎంపీటీసీ పిట్ల సత్తయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు, తుక్కాపూర్ సర్పంచ్ చిక్కుడు చంద్రం, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు విభీషన్ రెడ్డి, నాయకులు చంద్ర శేఖర్ గౌడ్, స్వామి రెడ్డి, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

అనంతరం గ్రామానికి చెందిన కాముని రాజు కూతురు మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొద్దీ రోజుల క్రితం గుడికందుల గ్రామంలో రామారం గోపాల్ రెడ్డి, తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి కూతురు మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలం జప్తిలింగారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల ఉపాధి హామీ పథకం కూలి పనికి వెళ్లి ట్రాక్టర్ ప్రమాదంలో బ్యాగరీ ఉమ్మరాజు మృతి చెందిన విషయం తెల్సిందే. అనారోగ్యంతో పడాల బాలేష్ యాదవ్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఇరు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ-తొగుట

దుబ్బాక అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రఘునందన్ రావు అహర్నిశలు కృషి చేస్తున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం, సీనియర్ నాయకుడు విభీషన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో విలేకరులతో మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప మీరు చేసింది ఏమి లేదని ఎద్దేవా చేశారు. దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి నియోజకవర్గానికి, తొగుట మండలానికి ఏమి చేశారని ప్రశ్నించారు. దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు గెలుపొందిన అనంతరం నియోజకవర్గం అభివృద్ధి ముందుకు సాగుతుందన్నారు. తరువాత అసెంబ్లీ సమావేశాలలో తొగుట మండలం రోడ్ల గురించి ఎన్నో సార్లు మాట్లాడారని గుర్తు చేశారు. సిరిసిల్ల, సిద్ధిపేట, గజ్వేల్ నియోజకవర్గాలకు కేటాయించినట్లు దుబ్బాక నియోజకవర్గానికి నిధులు కేటాయించాలని కొట్లాడి నిధులు తీసుకవచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే రఘు నందన్ రావుతోనే సాధ్యం అవుతుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నంట స్వామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింహ రెడ్డి, పరమేష్, కళ్యాణ్ దాస్, గుల్ల రాజు, బాలరాజు, మురళి, శ్రీకాంత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పాడి పంటలు బాగుండాలి

దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట : పాడి పంటలు బాగుండాలి, ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కాన్గల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దయతో నియోజకవర్గ పరిధిలో పాడి పంటలు బాగుండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, సేవాదళ్ జిల్లా అధ్య క్షులు యెన్నం భూపాల్ రెడ్డి,జిల్లా నాయకులు విజయ్ పాల్ రెడ్డి, మైపాల్ రెడ్డి, ఉప్పలయ్య, నాయకులు కొండల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ముడికే స్వామి యాదవ్,మాజీ ఎంపీటీసీ పిట్ల సత్తయ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా ఆరోగ్య మహిళా కేంద్రాలు

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ఆరోగ్య మహిళా కేంద్రాలు, కంటి వెలుగు శిబిరాలు సమర్ధవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. శనివారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లతో వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఆరోగ్య మహిళా కేంద్రాలు కంటి వెలుగు శిబిరాలు సమర్ధవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జి ల్లా నుంచి అదనపు కలెక్టర్ వీరారెడ్డి ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గాయత్రీ దేవి, సివిల్ సప్లైస్ అధికారులు సుగుణ బాయ్, వనజాత, ఆర్డీవో నగేష్,త దితరులు పాల్గొన్నారు.

నాగయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేకపూర్ మండలంలోని చాట్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురయ్యారు. కాగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి శనివారం నాగయ్య ఇంటికి వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని నాగయ్యకు మనోధైర్యం నింపారు. పరామర్శించిన వారిలో పిఎసిఎస్ చైర్మన్ అలేటి ఇంద్రసేనారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్ గుప్తా, ఎంపిటిసి ల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ ఎంపిటిసి కావ్య దర్గయ్య, లక్ష్మణ్, ఐలేని తదితరులున్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు : నంగునూరు గ్రామానికి చెందిన హమాలి కార్మికుని తల్లి దేవులపల్లి ఎల్లవ్వ పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం నంగునూరు ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్ 50 కిలోలు, మాజీ సర్పంచ్ దేవులపల్లి యాదగిరి 50 కిలోల బియ్యాన్ని వారి అనుచరుల ద్వారా మృతురాలి కుటుంబానికి అందజేశారు. వార్డు సభ్యులు పాపిగారి నరేష్, దేవులపల్లి గణేష్, భూమయ్య, హరిబాబు, జంగిటి శ్రీనివాస్, గోనెపల్లి శివప్రసాద్,అనరాజు నాగరాజు, దాసరి కిషన్ , నాయకులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెల పంపిణీ

నవ తెలంగాణ-సిద్ది పేట

గందెసిరి భారతి-కృష్ణమూర్తి వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి సహకారంతో లావణ్య వివాహ సందర్భంగా పుస్తె మట్టెలు, చీర, పెద్ది నాగమణి-వైకుంఠం వార్షికోత్సవ సందర్భంగా వారి సహకారంతో 25 కేజీల బియ్యం అందజేసినట్లు వాసవి క్లబ్ జోన్ చైర్మన్ సోమ వనజ, డిస్టిక్ ఇంచార్జ్ నేతి వేణు కుమార్‌లు తెలిపారు. వారు మాట్లాడుతూ నేతి స్వాతి -రాజుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి సహకారంతో సౌజన్య వివాహ సందర్భంగా పుస్తె మట్టెలు, చీర బహుకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రెటరీ మాంకాళ శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్ర ప్రసాద్, తొడుపునూరి కృష్ణవేణి, అరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, పీఆర్వో అయిత శంకర్, గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం, బుక్క శివకుమార్, పాల్తి అంజు కుమార్, లత, ఉమ, రాణెమ్మ, దీప పాల్గొన్నారు.